teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 360 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 24 మే 2025 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## ఆర్సీబీకి షాక్ ఇచ్చిన సన్ రైజర్స్!

ఇషాన్ కిషన్ మాస్ బ్యాటింగ్.. దడ పుట్టించాడు!


07


02

మరోసారి తెరపైకి సంధ్య థియేటర్

## తొక్కిసలాట ఘటన

సీపీ ఆనంద్ కు మరోసారి హెచ్ఆర్సీ నోటీసులు జారీ

6 వారాల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచనలు

గత నివేదికలో సరైన వివరాలు లేవని కమిషన్ ఆగ్రహం

హైదరాబాద్‌లో హాస్టల్స్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. చట్టపరమైన నిబంధనలు పాటించకుండా అపరిశుభ్రంగా, ఆరోగ్యానికి హానికరంగా ఉన్నాయి, ఇందులో భాగంగా చాలా హాస్టల్స్ లలో కిచెన్ లు అపరిశుభ్రంగా, బొద్దింకలు, ఎలుకలు సంచరిస్తున్నాయి, ఆహార నిల్వలు నేలపైనే ఉన్నాయి ఈ హాస్టల్స్ లలో విద్యార్థులు, ఉద్యోగాలు చేసేవారు నివసిస్తున్నారు. కాగా ఇట్టి విషయాలు హాస్టల్లలో టాస్క్ ఫోర్స్ బృందాల దాడులు నిర్వహించడం ద్వారా వెలుగులోకి వచ్చాయి



# గలీజు హాస్టల్స్

హైదరాబాద్ హాస్టళ్లలో టాస్క్ ఫోర్స్ బృందాల దాడులు

30 హాస్టల్‌లకు నోటీసులు జారీ

5 హాస్టల్స్ కిచెన్ లు సీజ్

నిబంధనలు పాటించని హాస్టల్స్ కు రూ. 2,45,500 జరిమానా

హాస్టళ్లలో అపరిశుభ్రమైన కిచెన్, ఆహార పదార్థాల నిల్వ


బొద్దింకలు, ఎలుకల వంటి సమస్యలు గుర్తింపు

58 హాస్టల్స్ తనిఖీల్లో వెలుగుచూసిన సమస్యలు


02

హైదరాబాద్‌లో శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ టాస్క్ ఫోర్స్ బృందాలు 58 హాస్టల్స్‌పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. ఖైరతాబాద్, ఎల్‌బీ నగర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి జోన్‌లలోని హాస్టల్‌లలో ఈ దాడులు నిర్వహించినట్టు అధికారులు పేర్కొన్నారు.

## తెలంగాణలో తొలి కరోనా కేసు నమోదు



హైదరాబాద్లో ఓ వైద్యునికి కరోనా పాజిటివ్ గా నిర్ధారణ

ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి

బహిరంగ ప్రదేశాలలో మాస్కులు ధరించాలని సూచన

ఈ మేరకు అధికారులు వెల్లడి

హైదరాబాద్, మే 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో తొలి కరోనా కేసు నమోదు అయింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని కూకట్ పల్లిలో ఓ వైద్యునికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ

మిగతా 2 లో


02

## మెట్రో ఛార్జీలను సవరణ చేస్తూ సంస్థ ప్రకటన

కనిష్ఠంగా 2 కిలోమీటర్లలోపు టికెట్ ధర రూ. 11 రూ.

గరిష్ఠంగా రూ.69 వరకు ధరల నిర్ణయం

అమల్లోకి మే 24 నుంచి తగ్గిన చార్జీలు



## కేసీఆర్, కవిత మధ్య లేఖ.. ఓ డ్రామా

అసలు అందులో ఏమీ లేదని సెటైర్

బీఆర్ఎస్ అంటే డాడీ, డాటర్, సన్ పార్టీ అని ఎద్దేవా

కుటుంబ పార్టీలతో రాష్ట్రానికే కాదు దేశానికి కూడా ప్రమాదం

ఎమ్మెల్సీ కవిత లేఖపై స్పందించిన కిషన్ రెడ్డి



# ఎన్నికలప్పుడే రాజకీయాలు..

తర్వాత సమన్వయంతో రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలి

పస్తాపూర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి వాఖ్యలు

తెలంగాణ బ్యూరో, మే 23 (తీన్మార్ న్యూస్): ఎన్నికలప్పుడే రాజకీయాలని తర్వాత అందరిని కలుపుకొని పోయి రాష్ట్ర అభివృద్ధికి ప్రజాసంక్షేమానికి పాటుపడతామని పస్తాపూర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి

మిగతా 2 లో

కాళేశ్వరం కుంగుబాటు నివేదికపై

## ఉత్తమ్ పీపీ ప్రజెంటేషన్

కేసీఆర్, హరీష్ నోటీసులకే వణికుతున్నారు: మంత్రి ఉత్తమ్

విచారణకే ఆదేశించాం.. ఇంకా చర్యలు తీసుకోలేదు



హైదరాబాద్, మే 23 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం కుంగుబాటుపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదికపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం సెక్రటేరియట్ లో మంత్రి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో వికృత, వికారమైన విధానాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జ్యుడీషియల్ కమిషన్ విచారణలో భాగంగా కేసీఆర్, హరీష్‌కు నోటీసులు

మిగతా 2 లో



## లెటర్ లీక్ వెనుక కుట్ర

కెసిఆర్ చుట్టూ దయ్యాలున్నాయ్.. వాటి వళ్లే లేఖ లీక్

పార్టీ అధినేతకు రాసిన లేఖ బయటికి రావడం బాధాకరం

వ్యక్తిగత ఎజెండా ఏమీ లేదు : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మే 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపిన ఎమ్మెల్సీ కవితపై లేఖపై ఆమె స్పందించారు. ఆ లేఖ రాసింది నేను అయితే నా తండ్రి, బీఆర్ఎస్ నేత, మా పార్టీ అధినేతకు రాసిన లేఖ బయటికి రావడం బాధకరమన్నారు. ప్రజలు ఎజెండా, నా వ్యక్తిగత అభిప్రాయం చెప్పలేదు. నా వ్యక్తిగత

మిగతా 2 లో

## బెట్టింగ్ యాప్స్ వల్ల ప్రాణాలు పోకూడదు

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్

సుప్రీం కోర్టులో పాల్ పిటిషన్ పై విచారణ

బెట్టింగ్ యాప్స్ పై కేంద్రానికి నోటీసులు : పాల్


.. వివరాలు 2లో

## తెలంగాణ, ఏపీ సివిల్ సప్లైస్ మంత్రుల భేటీ

రాష్ట్రాల మధ్య సమస్యలను చర్చించినట్లు సమాచారం



## ఇంకా మావోయిస్టులు ఉంటే వెంటనే లొంగిపోవాలి



కగార్‌పై ఆపరేషన్‌తో తమకు సంబంధం లేదు: డీజీపీ

ఆపరేషన్ మొత్తం కేంద్ర బలగాలే నిర్వహిస్తున్నాయ్

ఆపరేషన్ కగార్‌పై తెలంగాణ డీజీపీ కీలక వ్యాఖ్యలు

## రసవత్తరంగా కొనసాగుతున్న 72వ మిస్ వరల్డ్ పోటీలు

వైభవంగా హెడ్-టు-హెడ్ ఛాలెంజ్ గ్రాండ్ ఫినాలే

ప్రతిష్టాత్మక కార్యక్రమం కోసం 20 మంది కంటెస్టెంట్స్ ఎంపిక

ఈ మేరకు కీలక దశకు చేరుకున్న పోటీలు



.. వివరాలు 2లో

# గలీజు హాస్టల్స్







హైదరాబాద్, మే 23 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ టాస్క్ ఫోర్స్ బృందాలు 58 హాస్టల్స్‌పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. ఖైరతాబాద్, ఎల్‌బీ నగర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి జోన్‌లలోని హాస్టల్‌లలో ఈ దాడులు నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ హాస్టల్‌లలో విద్యార్థులు, ఉద్యోగులు నివసిస్తుండగా అపరిశుభ్రమైన కిచెన్‌లు, నేలపైనే ఆహార పదార్థాల నిల్వ, బొద్దింకలు, ఎలుకల సమస్యలు వంటి సమస్యలు గుర్తించారు. అలాగే ఫుడ్ హ్యాండ్లర్లు, హెయిర్ క్యాప్‌లు, ఏప్రాన్‌లు ధరించకపోవడం గడువు ముగిసిన ఆహార పదార్థాల వినియోగం, కిటికీలకు ఇన్‌సెక్ట్- ప్రూఫ్ స్క్రీన్‌లు లేకపోవడం వంటి నిబంధనలు ఏవీ పాటించడం లేదని అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, మహిళా కమిషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ తనిఖీల్లో 30 హాస్టల్‌లకు నోటీసులు జారీ చేశారు. 5 హాస్టల్స్ కిచెన్‌లను సీజ్ చేశారు. నిబంధనలు పాటించని హాస్టల్స్ కు జీహెచ్ఎంసీ చట్టం, 1955 ప్రకారం రూ. 2,45,500 జరిమానా విధించారు. హాస్టల్స్ యజమానులకు నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, నిర్లక్ష్యం వహిస్తున్నారని అలాంటి వారిపై మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి ఆదేశాలతో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## ఇంకా మావోయిస్టులు ఉంటే వెంటనే లొంగిపోవాలి

హైదరాబాద్, మే 23(తీన్మార్ న్యూస్): ఆపరేషన్ కగార్‌పై తెలంగాణ డీజీపీ జితేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌తో తమకు సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఆ ఆపరేషన్ మొత్తం కేంద్ర బలగాలే నిర్వహిస్తున్నాయని అన్నారు. తెలంగాణలో ఇప్పటివరకు 300 మంది మావోయిస్టులు లొంగిపోయారని అన్నారు. ఇంకా రాష్ట్రంలో ఎవరైనా మావోయిస్టులు ఉంటే వెంటనే లొంగిపోవాలని పిలుపునిచ్చారు. అంతేకాదు హైదరాబాద్ ఉగ్ర కుట్ర సూత్రధారి సమీర్ కేసు దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. హైదరాబాద్‌లో స్లీపర్ సెల్స్‌ను గుర్తిస్తున్నామని, వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ఉగ్రకుట్రకు ఒక గ్రూప్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేశారు. ఏర్పాటు దశలోనే గ్రూపును కనిపెట్టి విచ్ఛిన్నం చేసినట్లు తెలిపారు.

## కాళేశ్వరం కుంగుబాటు నివేదికపై "ఉత్తమ్" పీపీ ప్రజెంటేషన్



మొదటి పేజీ తరువాయి

పంపిస్తే తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. వారి వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్, హరీష్ నోటీసులకే వణికిపోతున్నారని విమర్శించారు. తాము విచారణకే ఆదేశించామని ఇంకా చర్యలు తీసుకోలేదని స్పష్టం చేశారు. వైఎస్ హయాంలో తుమ్మిడిహెట్టి వద్ద శంకుస్థాపన చేసి రూ. 38వేల కోట్లతో ప్రారంభించామన్నారు. తర్వాత కేసీఆర్ అధికారంలోకి వచ్చారని తెలిపారు. రూ. 38 వేల కోట్లకు డిజైన్, అప్రూవ్ అయ్యిందని అదే ఆయకట్టుకు బీఆర్ఎస్ అంచనాలు పెంచిందని చెప్పారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి కాళేశ్వరం కాదు వాళ్ళ జేబులు నింపుకోవడానికే అని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. మీరు ఏమి చేయకుంటే నోటీసులకు ఎందుకు భయపడుతున్నారు? అని ప్రశ్నించారు. మీరు అంత బాగా కాళేశ్వరం కట్టి ఉంటే కమిషన్ ముందుకు వెళ్ళి వివరించాలన్నారు. బాంబులు అని అనుమానాలు ఉంటే, ఆధారాలు ఉంటే కమిషన్ కు ఫిర్యాదు చేయాలని స్పష్టం చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేవని అబద్ధం చెప్పి ప్రాజెక్టు రిడిజైన్ చేసి మేదిగడ్డకు మార్చారన్నారు. కాళేశ్వరం గురించి వాళ్లకు వాళ్ళే గొప్పలు చెప్పుకుంటున్నారని కాళేశ్వరం ఖర్చు నాలుగు రేట్లు పెరిగితే నామమాత్రంగా ఆయకట్టు పెరిగిందన్నారు. తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్టు వైట్ ఎలిఫెంట్ అన్నారు. కాళేశ్వరం నోటీసులు అందగానే బిఆర్ఎస్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. గతంలో పేరున్న రాజకీయ నాయకులు కమీషన్ల ముందు హాజరయ్యారు. బీఆర్ఎస్ తీరును ప్రజలు ఖండించాలి. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టు కూలింది. బాంబులు అవి ఉంటే అప్పుడు మిరే అధికారంలో ఉన్నారు. పోలీసులు మీ ఆధీనంలో ఉన్నారు. అప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదు. తప్పుడు ఆరోపణలు చేసినందుకు మీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు కాళేశ్వరం పై నివేదిక ఇచ్చింది. డ్యామ్ సేఫ్టీపై ఎన్‌డీఎస్ఏ విచారణ చేసి ఘోర తప్పిదాలు జరిగాయని స్పష్టం చేసింది అని మంత్రి వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో దోపిడీ జరిగిందని. ఘోర తప్పిదాలు జరిగాయని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. తుమ్మిడిహెట్టి నుంచి మేదిగడ్డ కు ఎందుకు మార్చారో ఇప్పటికి స్పష్టం చేయలేదని అది రైతులకు నీళ్లు ఇవ్వడానికి కాదన్నారు. బీఆర్ఎస్ నేతలు రూ. 62 వేల కోట్ల ప్రజా ధనం వృథా చేశారని ఆరోపించారు. కాళేశ్వరానికి అంచనాలకు మించి 62 వేల కోట్లు ఖర్చు చేశారని ఆ వృథా ఖర్చుతో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు పూర్తి అయ్యేవని తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా ఇన్ఫ్రా స్ట్రక్చర్ పనులకు కార్పొరేషన్లు లోన్లు ఇవ్వలేదని అలాంటి కార్పొరేషన్ల దగ్గరకు వెళ్లి తక్కువ సమయంలో ఎక్కువ వడ్డీతో నిధులు తెచ్చారన్నారు. మన పిల్లల్ని, వాళ్ళ పిల్లల్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి కాళేశ్వరం నిర్మాణం చేశారని విమర్శించారు. కాళేశ్వరంను ఏవిధంగా వినియోగంలోకి తీసుకు రావాలో ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. దేశంలోని బ్యారేజ్ నిర్మాణ నిపుణులు అవి నిరుపయోగంమే అంటున్నారని జ్యూడిషియల్ కమిషన్ పూర్తిగా స్వతంత్ర సంస్థ అని స్పష్టం చేశారు. దాంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

## తెలంగాణ, ఏపీ సివిల్ సప్లైస్ మంత్రుల భేటీ

తెలంగాణ బ్యూరో, మే 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ, ఏపీ సివిల్ సప్లైస్ మంత్రులు నాదెండ్ల మనోహర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల మధ్య సివిల్ సప్లైస్ సంబంధిత సమస్యలను చర్చించినట్టు తెలుస్తోంది. బియ్యం సేకరణ, పంపిణీ, రేషన్ సరఫరాలలో ఇరు రాష్ట్రాల సమన్వయం వంటి అంశాలపై కీలక చర్చ జరిగింది. 2014 రాష్ట్ర విభజన తర్వాత ఏపీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా బియ్యం సేకరణ, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి సరఫరాలో ఇరు రాష్ట్రాలు సమన్వయంతో పని చేశాయని పేర్కొన్నారు. ఏపీలో రేషన్ కార్డుదారులకు నెలకు 5 కిలోల ఉచిత బియ్యం, చక్కెర, నూనె, పప్పు సరఫరా ఏర్పాట్లను వివరించిన నాదెండ్ల మనోహర్ సరిహద్దు ప్రాంతాల్లో రేషన్ అక్రమ రవాణా వంటి సమస్యలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

తెలంగాణలో ఉచిత బియ్యం పంపిణీ కొనసాగుతున్నా, ధాన్యం సేకరణలో కనీస మద్దతు ధర అమలులో సమస్యలు ఉన్నాయని, అక్రమ రవాణాను నియంత్రించడానికి ఉమ్మడి చర్యలు అవసరమని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. రెండు రాష్ట్రాలు ఎఫ్‌సీఐ కి బియ్యం సరఫరాలో కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని, రేషన్ పంపిణీలో పారదర్శకత పెంచాలని, సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని, ఎంఎస్పీ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

## మెట్రో ఛార్జీలను సవవరణ చేస్తూ సంస్థ ప్రకటన



హైదరాబాద్, మే 23 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు ఎల్ అండ్ టీ మెట్రో యాజమాన్యం గుడ్ న్యూస్ చెప్పింది. టికెట్ ధరలను ఇటీవల పెంచిన ఎల్ అండ్ టీ సంస్థ సవరించిన ధరలపై తాజాగా 10 శాతం తగ్గిస్తున్నట్లు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు శుక్రవారం మెట్రో ఛార్జీలను సవవరణ చేస్తూ ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ ఒక ప్రకటన విడుదల చేసింది. 10 శాతం తగ్గించిన తర్వాత మెట్రో ఛార్జీలను ఎల్ అండ్ టీ మెట్రో ప్రకటించింది. ఇందులో భాగంగా కనిష్ఠంగా 2 కిలోమీటర్ల లోపు టికెట్ ధర రూ. 11 రూపాయలు చేసింది. గరిష్ఠంగా రూ.69 వరకు ధరలను నిర్ణయించింది. ఇక తగ్గిన చార్జీలు మే 24వ తేదీ నుంచి అమల్లోకి రానున్నట్లు సంస్థ స్పష్టం చేసింది. కాగా, ఇటీవల మెట్రో టికెట్ ధరల మీద 20 శాతం పెంచాలని నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రయాణికుల్లో తీవ్ర ఆగ్రహం, వ్యతిరేకత రావడంతో తర్వాత తాజాగా సంస్థ పది శాతం తగ్గింపు నిర్ణయం తీసుకుంది.

**సవరించిన మెట్రో రైల్ ఛార్జీలు**

- రెండు కిలోమీటర్ల వరకు రూ. 11
- 2 నుంచి 4 కిలోమీటర్ల వరకు రూ.17
- 4 నుంచి 6 కిలోమీటర్ల వరకు రూ.28
- 6 నుంచి 9 కిలోమీటర్ల వరకు రూ.37
- 9 నుంచి 12 కిలోమీటర్ల వరకు రూ.47
- 12 నుంచి 15 కిలోమీటర్ల వరకు రూ.51
- 15నుంచి 18 కిలోమీటర్ల వరకు రూ.56
- 18నుంచి 21 కిలోమీటర్ల వరకు రూ.61
- 21 నుంచి 24 కిలోమీటర్ల వరకు రూ.65
- 24 నుంచి ఆపై కిలోమీటర్ల కు రూ.69

## బెట్టింగ్ యాప్స్ వల్ల ప్రాణాలు పోకూడదు





తెలంగాణ బ్యూరో, మే 23 (తీన్మార్ న్యూస్): బెట్టింగ్ యాప్స్ వల్ల ఇప్పటికే వేల మంది చనిపోయారని, ఇకనైనా ఆ తరహా మరణాలు సంభవించకూడదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కోరుకుంటున్నారు. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై సుప్రీం కోర్టులో ఆయన వేసిన పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్‌కే సింగ్ బెంచ్ విచారించింది. కేంద్ర ప్రభుత్వంతో పాటు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసి విచారణ వాయిదా వేసింది. ఈ పరిణామంపై కేఏ పాల్ మీడియాతో మాట్లాడారు. బెట్టింగ్ యాప్స్ పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. కేంద్రానికి నోటీసులు ఇచ్చింది. అవసరమైతే రాష్ట్రాలకు కూడా నోటీసులు పంపిస్తామని పేర్కొంది. బెట్టింగ్ యాప్‌ల వల్ల ఇప్పటికే వేల మంది చనిపోయారు. లక్షలు, కోట్లు అప్పులు చేస్తూ ఆత్మహత్యలు చేసుకుంటారు. ఆత్మహత్యలను అడ్డుకునేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని? ప్రశ్నిస్తూ సుప్రీం కోర్ట్ నోటీసులు జారీ చేసింది. సిగరెట్ త్రాగితే హానికరం అని ఉంటుంది. స్మోకింగ్ కంటే మిలియన్ టైమ్స్ డేంజర్ బెట్టింగ్ యాప్స్. దాదాపు 1,100 లకు పైగా సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్ కోసం ప్రమోషన్ చేస్తున్నారు. బదులుగా కోట్ల రూపాయలను తీసుకుంటున్నారు. బెట్టింగ్ యాప్స్ వల్ల భవిష్యత్ లో ఆత్మహత్యలు జరక్కుండా చూడాల్సిన అవసరం ఉంది. మనీల్యాండరింగ్ జరగకుండా ఉండాలంటే బెట్టింగ్ యాప్ లను నిషేధించేలా కేంద్రం చట్టం తీసుకురావాలి అని కేఏ పాల్ ఆకాంక్షించారు.

## రసవత్తరంగా కొనసాగుతున్న 72వ మిస్ వరల్డ్ పోటీలు




హైదరాబాద్, మే 23 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. ఈ మేరకు మిస్ వరల్డ్ పోటీలు కీలక దశకు చేరుకున్నాయి. తాజాగా హెడ్-టు-హెడ్ ఛాలెంజ్ గ్రాండ్ ఫినాలే హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్లో వైభవంగా జరిగాయి. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కోసం 20 మంది కంటెస్టెంట్స్ ఎంపిక అయ్యారు. యూరప్, ఆఫ్రికా, ఆసియా, అమెరికా అండ్ కరేబియన్ ఖండాల నుంచి 20 మంది కంటెస్టెంట్స్ హెడ్-టు-హెడ్ ఛాలెంజ్‌లో పాల్గొన్నారు. వారు తమ వ్యక్తిత్వాన్ని, సామాజిక స్పృహను ప్రదర్శిస్తూ, మానసిక ఆరోగ్యం, మహిళా సాధికారత, విద్య, పర్యావరణ సంరక్షణ, సాంస్కృతిక పరిరక్షణ వంటి కీలక విషయాలపై ప్రసంగించారు. ఇందులో మిస్ వేల్స్, మిస్ టర్కీ, మిస్ ట్రినిడాడ్, టొబాగో, మిస్ జాంబియా సుందరీమణులు హెడ్-టు-హెడ్ కాంటినెంటల్ విజేతలుగా ఎంపికయ్యారు. మిస్ వరల్డ్ హెడ్-టు-హెడ్ ఛాలెంజ్ ఫైనల్ నుంచి మిస్ ఇండియా నందిని గుప్తాకు చోటు దక్కలేదు. కాగా, ఈ నెల 31న గ్రాండ్ ఫినాలే జరగబోతుంది. ఆ రోజే ప్రపంచ విన్నర్‌ను ప్రకటిస్తారు.

## తెలంగాణలో తొలి కరోనా కేసు నమోదు



మొదటి పేజీ తరువాయి

అయిందని అధికారులు ప్రకటించారు. గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆయనకు %=ూజ=% టెస్ట్ చేయగా పాజిటివ్ వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం ఆయనను క్వారంటైన్లో ఉంచామని, ఆయన ఇంట్లో సభ్యులకు కూడా కరోనా పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అయితే ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపిన తెలంగాణ వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాలలో మాస్కులు ధరించాలని సూచించారు. కరోనా లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా టెస్టులు చేయించుకొని స్వీయ జాగ్రత్తలు పాటించాలన్నారు.

## కేసీఆర్, కవిత మధ్య లేఖ.. ఓ డ్రామా



హైదరాబాద్, మే 23 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖపై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పందించారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ - కవిత మధ్య లేఖ అనేది ఓ డ్రామా అని కొట్టిపారేశారు. అసలు అందులో ఏమీ లేదని సెటైర్ వేశారు. ఇలాంటి కుటుంబ పార్టీలతో రాష్ట్రానికే కాదు దేశానికి కూడా ప్రమాదమని అన్నారు. బీఆర్ఎస్ అంటే డాడీ, డాటర్, సన్ పార్టీ అని ఎద్దేవా చేశారు. ఆ పార్టీని, ఆ నాయకులను తెలంగాణ సమాజం ఎప్పుడో తిరస్కరించిందని తెలిపారు. మునిగిపోయిన పార్టీ గురించి మాట్లాడుకోవడం కూడా దండగ అని అన్నారు.తెలంగాణకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎంతో చేసిందని తెలిపారు. మోడీ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో అనేక సంస్థలు ఏర్పాటు చేశారని కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో భారీగా మౌలిక వసతుల కల్పన జరుగుతోందని తెలిపారు. చిరు ధాన్యాలపై పరిశోధనలను ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో రూ.250 కోట్లతో సిరిధాన్యాల గ్లోబల్ విశిష్టతా కేంద్రం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. మిల్లెట్స్ మ్యూజియం, ఫామ్స్ రాబోతున్నాయని అన్నారు. మిల్లెట్స్ పంట ప్రోత్సాహానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. అంతేకాదు హైదరాబాద్‌లో కవచ్ ప్రాజెక్ట్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను బలోపేతం చేస్తామని అన్నారు.

## మరోసారి తెరపైకి సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన




హైదరాబాద్, మే 23 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో డిసెంబర్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై 6 వారాల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. తెలంగాణ పోలీసులు గతంలో ఇచ్చిన నివేదికలో సరైన వివరాలు లేవని కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనలో అల్లు అర్జున్ నటించిన పుష్ప 2: ది రూల్ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట జరిగి, రేవతి అనే 39 ఏళ్ల మహిళ మరణించగా, ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై అడ్వకేట్ రామారావు ఇమ్మనేని ఫిర్యాదు చేయడంతో జాతీయ మానవ హక్కుల కమిషన్ చర్యలు తీసుకుంది. చిక్కడపల్లి పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, తగిన ఏర్పాట్లు చేయకపోవడం వల్ల ఈ తొక్కిసలాట జరిగిందని, దీనివల్ల రేవతి మరణించి, ఆమె కుమారుడు గాయపడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఎన్నికలప్పుడే రాజకీయాలు..

మొదటి పేజీ తరువాయి



రావలసిన నిధుల కోసం ఎన్నిసార్లైనా ప్రధాని మోదీని కలుస్తామని తెలంగాణకు అవసరమైన ఫండ్స్ తీసుకొస్తామంటూ చెరువు మీద అలిగితే వాసన మనకే కదా అంటూ ఒకాయన ఫాంహౌస్ లో పడుకున్నారన్నారు. నేను మీ కోస్ పనిచేస్తా కష్టపడతానని సీఎం రేవంత్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం ఉంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని ఇంకా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు రూ. 3 లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చి పలు కంపెనీలతో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్రంతో కలిసి పనిచేస్తామన్నారు. మీరు అండగా ఉండండి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని వెల్లడించారు.

## లెటర్ లీక్ వెనుక కుట్ర

మొదటి పేజీ తరువాయి

ఎజెండా ఏమీ లేదన్నారు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. కేసీఆర్ దేవుడు ఆయన చుట్టూ కొన్ని దయ్యాలున్నాయి. వాళ్లవల్లే నా లేఖ బయటికి వచ్చింది. నేను రాసిన లేఖే బయటకు వచ్చిందంటే పార్టీలో సామాన్యుల పరిస్థితి ఏమిటి అర్థం చేసుకోవాలన్నారు ఎమ్మెల్సీ కవిత. లెటర్ లీక్ వెనుక కుట్ర ఉందన్నారు ఎమ్మెల్సీ కవిత. కుటుంబ పార్టీ ఐక్యంగా ఉన్నాం కోవర్టులను తొలగించుకుంటేనే పార్టీకి మనుగడ వారివల్ల పార్టీకి నష్టం జరుగుతోందన్నారు ఎమ్మెల్సీ కవిత.

# అల్వాల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జి.వేణు గోపాల్ రెడ్డి ఎంపిక



పెద్దమందడి, మే 23 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల పరిధిలోని అల్వాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చిన్న గౌని. వేణుగోపాల్ రెడ్డి నీ ఎంపిక చేశారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఈ ఎన్నిక చేపట్టబడింది. ఈ సమావేశంలో మాజీ ఉప సర్పంచ్ జి.సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ గ్రామస్థుల సూచనలతో వేణుగోపాల్ రెడ్డి నీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల సమిష్టి కృషితో పార్టీ అభివృద్ధికి పాటుపడతాను. అలాగే ఎమ్మెల్యే మేఘారెడ్డి గారి మార్గదర్శనంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిగట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చిన్న మొగులయ్య ఎంపిక

**పార్టీలో పని చేసే వారికి పదవులు రావడం నిదర్శనం.**

**ఎన్నుకున్న గ్రామ కాంగ్రెస్ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన చిన్న మొగులయ్య.**



పెద్దమందడి, మే 23. (తీన్మార్ న్యూస్) పెద్దమందడి మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చిన్న మొగులయ్యను శుక్రవారం ఉదయం ఎంపిక చేశారు. ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మద్దిగట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్షునిగా మొగులయ్యను మాజీ సర్పంచ్ పుట్ట మోనీ నారాయణ,మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య గౌడ్, చాపల సత్య రెడ్డిఎంపిక చేసి నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన చిన్న మొగులయ్య మాట్లాడుతూ 2008 నుంచి పట్టిన కాంగ్రెస్ పార్టీ జెండాను వదలకుండా,గతంలో ప్రతిపక్షంలో వున్న కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ నేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గతంలో కేవలం ఒక సామాన్య కార్యకర్త నుంచి గ్రామ బీసీ సెల్ అధ్యక్షునిగాను,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగాను పార్టీ కోసం ఎన్నో సేవలు చేశామని తెలిపారు. కాంగ్రెస్స్ పార్టీ క్యాడర్ పై ఎంతో నమ్మకముందని,కింది స్థాయి నుంచి వస్తేనే నాయకునిగా ఎదగవచ్చని అన్నారు. గ్రామంలో కష్ట పడ్డ కార్యకర్తలకు పదవులు రావడం అంటే వీటికి నిదర్శనం అని అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. గ్రామంలో ప్రతి ఒక్క కార్యకర్తను కల్పుకొని పోతానని అన్నారు. రాబోవు స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కై శాయశక్తులుగా పని చేస్తామని వారు అన్నారు.


# బాల సదనం నుండి అమెరికకు దత్తత



హనుమకొండ జిల్లా, మే 23 (తీన్మార్ న్యూస్): చట్టబద్దమైన దత్తత ప్రక్రియ శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆధ్వర్యంలో జరిగింది, సంబంధిత వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ శిశు గృహ, బాల సదనంలో ఆశ్రయం పొందుచున్న బాలిక (10) వివరాలను కేంద్ర దత్తత వనరుల విభాగంకు ఆన్లైన్ చేయగా అమెరిక దేశానికి చెందిన దంపతులు అంతర్ రాష్ట్ర దత్తత కోసం దరఖాస్తు చేసుకోగా దరఖాస్తును పరిశీలించిన కేంద్ర దత్తత వనరుల విభాగం సీనియారిటీ ప్రకారం గతంలో శిశు గృహ, బాలసదనంలో రక్షణ సంరక్షణ పొంది నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ కంట్రీ ఆడాప్షన్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతృత్వం ఒక వరమని అందుకు చట్ట బద్ధమైన దత్తత ప్రధాన మార్గమని, పిల్లలు లేని దంపతులు చట్ట బద్ధమైన దత్తతను తీసుకోవాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ ఇప్పటి వరకు 10 మంది పిల్లలను ఇంటర్ కంట్రీ అడాప్షన్ లో భాగంగా ఇటలీ, మాల్టా, లండన్, అమెరిక దేశాలకు దత్తత ఇచ్చామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు సందసాని రాజేంద్ర ప్రసాద్, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, బాల సదనం సూపరింటెండెంట్ ఎం కళ్యాణి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, దత్తత కేంద్రం సోషల్ వర్కర్ సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ప్రక్రియ వేగంగా జరగాలి

**అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**



జనగామ జిల్లా, మే 23 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ప్రక్రియ వేగంగా జరగాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాస పథకం, శానిటేషన్,గ్రామీణ ఉపాధి హామీ పథకం కి సంబంధించిన వివిధ అంశాలపై ఎంపీడీఓ లు, ఎంపీవోలు, ఏపీఓ లతో శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ కలెక్టరెట్ లోని వీసీ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసంకి సంబందించి ఈ నెల 28 లోపు మండల స్థాయి కమిటీ ల ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి..జిల్లా స్థాయి కమిటీకి నివేదికలను పంపించాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల కు సంబందించి వెరిఫికేషన్ పూర్తి చేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగ ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంకి సంబందించి కూలీలకు కనీస వేతనం విధిగా పెంచాలని మెటీరియల్ పనులకి సంబందించిన పౌల్ట్రీ, గోట్స్ షెడ్స్ తదితర వాటికి ఎంపీడీఓ లు త్వరగా మంజూరు తీసుకోవాలన్నారు. జల్ సంచయ్ జన్ భగీదారీలో భాగంగా నీటి వనరుల పరిరక్షణకి తీసుకున్న చర్యలను వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలన్నారు. అలాగే ప్రతీ గ్రామంలో ఇంకుడు గుంతలు, కమ్యూనిటి గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీడీఓ లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. శానిటేషన్ గురించి మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీ లు ఉదయం 9 గంటల లో లోపే రిపోర్ట్ చేయాలన్నారు. తడి, పొడి చెత్తని వేరు చేసి సరిగ్గా నిర్వహణ చేయాలనీ గ్రామ పంచాయతీ లలో అన్ని రికార్డ్ లు సరిగ్గా ఉండాలని జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు పంచాయతీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా పంచాయతీ సెక్రటరీ విధులకు గైర్హాజరు అవుతే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో %ణ=ణూ%, డీపీవో, %ాణవీ% తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు

**వాతావరణ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి**

**కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు**

**ధాన్యం కొనుగోళ్లు, రవాణా వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, మే 23 (తీన్మార్ న్యూస్): జిల్లాలో కల్తీ ఎరువులు, అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,

ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కలెక్టరేట్,ఎస్పీ కార్యాలయాలలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు, చేయడం జరిగిందని,ధాన్యం కొనుగోళ్లు, రవాణాలో వేగవంతం చేయాలన్నారు జిల్లా కలెక్టర్, శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని అందరూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులతో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే, కల్తీ ఎరువులను సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు, ఎరువుల షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డిఏపి, తదితర పురుగుల మందులు ఫర్టిలైజర్స్ స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలని, లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. మండల గ్రామస్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ లు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు,

ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన కార్య స్థానం లోనే ఉండాలని, ఇలాంటి విపత్తుకర సంఘటనలు వచ్చిన ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని, ముందస్తు ప్రణాళిక ప్రకారం వాగులు, చెరువులు, వంకలు, తదితర ప్రదేశాలను సందర్శించాలని, గత వరదల నేపథ్యంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల కారణంగా ఏదైనా సహాయక చర్యలు అవసరం అయితే జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ టెలిఫోన్ నెంబర్, 7995074803 లో సంప్రదించాలని ఆయన కోరారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే క్షేత్రస్థాయిలో అన్ని విభాగాల అధికారులు తాసిల్దారులు పనిచేయడం జరుగుతుందని, రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని తరలించాలని, సూచించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని, రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు, రెండు మూడు రోజుల్లో జిల్లాలోని లక్ష్యం పూర్తిచేయాలని ఆదేశించారు. గత రాబోయే రెండు మూడు రోజుల్లో వర్షాల సూచన ఉన్నందున స్థానిక మండల అధికారులు రైతులకు మీడియా మిత్రులకు సమాచారం అందిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులతో సమన్వయంతో పని చేస్తామని అన్నారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఫోన్ నెంబర్ 8712656922లో సంప్రదించాలని ఆయన సూచించారు. పోలీస్ యంత్రాంగం కల్తీ ఎరువులు, వాతావరణ పరిస్థితులు, ధాన్యం కొనుగోలు, అన్ని అంశాలపై సంబంధిత అధికారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ పిడి మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎవో విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిహెచ్ఓ మరియన్న, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, అన్ని మండల కార్యాలయాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చట్టాలను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**కార్మిక లోక పక్షాన ఉద్యమిస్తాం**

**మాజీ చీఫ్ విప్, మాజీ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, మే 23 =తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ కార్మిక విభాగం మరియు హనుమకొండ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్మిక సంక్షేమ మహోత్సవంలో వివిధ కార్మిక సంఘాల నాయకుల సమావేశం జరిగింది దాస్యం వినయ భాస్కర్ ఆధ్వర్యంలో సమావేశంలో వివిధ సంఘాల నాయకులు చర్చించి తీసుకున్న తీర్మానాలు

**రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానాలు**

- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లని ఉపసంహరించుకోవాలి
- ఎలక్షన్స్ ముందు ఇచ్చిన హామీని ఆటో కార్మికులకు రూపాయలు 12,000/ తక్షణమే అమలు చేయాలి
- ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్నటువంటి 14 రంగాల కార్మికులకి పెండింగులో ఉన్న బిల్లులను విడుదల చేయాలి
- గత ప్రభుత్వం కేటాయించిన కార్మిక భవన స్థలంలో భవన నిర్మాణం జరిపించాలి
- భవన నిర్మాణరంగా కార్మికుల అడ్డాలపై సౌకర్యాలు కల్పించాలి, వైద్య పరీక్షలు జరిపించి వైద్యం చేపించాలి
- నగరంలోని చిరు వ్యాపారులపై దౌర్జన్యాన్ని ఆపి చిరు వ్యాపారస్తుల చట్టం2014 ని వెంటనే %స్త్రఎఎ% నగరంలో అమలు చేయాలి
- జిల్లాలోని ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి చిరు వ్యాపారులకు వసతులు కల్పించాలి
- అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి హోటల్ రెస్టారెంట్, షాపింగ్ మాల్స్ కార్మికులకి %జూ×,ాఖీ% కనీస వేతనం RS 26000/ 8 గంటల పని అమలు చేయాలి
- ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలి
- ఆశ,అంగన్వాడి,స్కీం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు కనీస వేతనం 26000 చెల్లించాలి
- పై తీర్మానాల హక్కుల సాధనకై
- ఈనెల 27వ తారీకు సోమవారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుంది
- ESI, PF సంస్థల అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుంది
- ఈనెల 29న ఆటో కార్మికుల క్షతగాత్రుల కుటుంబాలను వినయ్ భాస్కర్ గారు కలుసుకోవడం జరుగుతుంది
- ఈ నెల 30 తారీఖున ఆటో కార్మికులు అందరూ కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది
- కాజీపేట రైల్వే స్టేషన్ దగ్గర ఆటో కార్మికులపై రైల్వే అధికారుల వేధింపులను వెంటనే ఉపసంహరించుకోవాలి
- పై సమస్యల పరిష్కారం కోసం దాస్యం వినయ్ భాస్కర్ గారు కార్మికుల పక్షాన హక్కుల సాధనకై వెన్నంటే ఉంటానని కార్మికులు అందరూ ఐక్యంగా సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు
- సమావేశాలు సదస్సులు సమావేశాలు సదస్సులు ప్రచార కార్యక్రమాలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తాము
- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూన్ 9న భారత రాష్ట్ర సమితి కార్మిక అనుబంధ విభాగం పాల్గొని విజయవంతం చేస్తుంది
- ఈనెల 31 తారీకు రోజున అన్ని కార్మిక సంఘాల ముగింపు సమావేశం జరుగుతుంది ఈ సమావేశ అధ్యక్షులు నాయిని రవి నాయకులు ఇంజాల మల్లేశం గారు ఈసంపల్లి సంజీవ మహమూద్ ఇస్మాయిల్ తేలు సారంగపాణి జి నరహరి, రవీందర్ రెడ్డి రఘుపతి రెడ్డి, రఘు, శివకుమార్ రాజారపు రాజు శ్రీధర్ రెడ్డి వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు

# వైభవోపేతంగా 9వ రోజు “సరస్వతి నవరత్న మాలా హారతి

**ఆశీర్వాదం పొందిన జిల్లా కలెక్టర్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 23 (తీన్మార్ న్యూస్): సరస్వతి పుష్కరాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న సరస్వతి నవరత్న మాలా హారతి 9వ రోజు శుక్రవారం కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున హాజరై శ్రీ సరస్వతీ దేవిని పూజించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరై, హారతి తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయన మాట్లాడుతూ, సాంస్కృతిక విలువలను, ధార్మిక పరంపరలను ఇలా ఉత్సవాల ద్వారా ముందుకు తీసుకెళ్లడం చాలా సంతోషమని తెలిపారు. సాయంత్రం వర్షం వచ్చినప్పటికి హారతి కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. సరస్వతి పుష్కరాలు జరగనున్న 26వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.





# రెడ్ క్రాస్ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి






## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

## పరకాలలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, భవన నిర్మాణానికి శంకుస్థాపన

## కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే రేవూరి, కలెక్టర్

హనుమకొండ జిల్లా, మే 23 (తీన్మార్ న్యూస్): రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నిర్మాణ పనులను ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వైద్యులుగా తమకు రక్తం విలువ తెలుసునని అన్నారు. తాను బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో వైద్యురాలిగా పనిచేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర గవర్నర్ సూచించారని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు జిల్లాలలో రెండు జిల్లాలు హనుమకొండ, వరంగల్ లలో రెడ్ క్రాస్ సొసైటీలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా భూపాలపల్లి, జనగామ జిల్లాలలో కూడా వీటిని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. థలసేమియా బాధితులకు ఎప్పటికప్పుడు రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. థలసేమియా భారీన పడిన చిన్నారులకు అప్పుడప్పుడు రక్తం లభించకపోవడంతో హైదరాబాద్ కు వెళ్తుంటారని పేర్కొన్నారు. అట్లాంటి వారందరికీ రెడ్ క్రాస్ ద్వారా సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ కి ప్రజాప్రతినిధులుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రెండు రోజుల క్రితం ఇక్కడ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డిజబులిటీ సెంటర్ తో పాటు థలసేమియా సెంటర్ను ఏర్పాటు చేయాలని తనకు వినతి పత్రాన్ని అందించారని పేర్కొన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున ఢిల్లీ కి వచ్చినట్లయితే హెల్త్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి వాటి ఏర్పాటుకు కృషి చేద్దాం అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ కొత్త తరహా సేవలను కృషి చేయాలని, ఇందులో భాగంగా మేనుస్ట్రువల్ హైజిన్ తో పాటు కౌమార దశ బాలికలకు రక్తహీనత ఏర్పడుతుంది కాబట్టి ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ పెరగడానికి ఐరన్ మాత్రలను అందించాలన్నారు. మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని సూచించారు. చిన్నచిన్న కేంద్రాలలో ముందుగా ఈ సేవలను ప్రారంభించాలన్నారు. ఇలాంటివి చేపట్టినట్లయితే రెడ్ క్రాస్ సేవలు పెరిగినట్లు అవుతాయని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి పట్ల అవగాహన కల్పించాలని కోరారు. డి అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించాలని కోరుతున్నట్లు తెలిపారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రతి ఊరి చివరి వరకు చేరతాయన్నారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా సమాజాన్ని ఆదుకున్న వారవుతారని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులు రక్తదానం చేయవచ్చునని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించి అవసరార్థులకు అందజేయాలన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో రక్త నిల్వలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల పట్టణంలో కోటిన్నర నిధులతో ఆధునిక వసతులతో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సేవా భావంతో రెడ్ క్రాస్ సొసైటీ ముందుకెళ్తుందని చెప్తున్నారు. పరకాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఆపద సమయంలో ఆదుకునే సొసైటీగా రెడ్ క్రాస్ కు ప్రజలలో మంచి పేరు ఉందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలిచిన వారవుతారని అన్నారు. పరకాల చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో అత్యవసర పరిస్థితులలో ఉన్నవారికి రక్త నిధి కేంద్రం అందుబాటులోకి వస్తుందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక స్పృహ కల్పించే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని పేర్కొన్నారు. సమాజానికి మన వంతు బాధ్యతగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. రక్తదానంపై అపోహలు వద్దని సూచించారు. ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన ఆరోగ్యం మరింత మెరుగవుతుందన్నారు. రక్తదానం పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. రక్తదానం చేయడం వలన ప్రాణదాతలుగా నిలుస్తామన్నారు. రక్తదానం చేయడంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. పరకాలలో ఏర్పాటుచేస్తున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ కు, అభివృద్ధి చేసేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని సొసైటీకి హామీ ఇచ్చారు. గ్రామాలలో గుడుంబా, డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని, నిర్మూలనకు చైతన్యం తీసుకురావాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ నుండి బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటుకు లేఖ అందిందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీకి రాష్ట్ర గవర్నర్ చైర్మన్ గా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా బ్లడ్ బ్యాంక్ ఉండాలని లేఖ వచ్చిందన్నారు. హనుమకొండ జిల్లాలో హనుమకొండ తో పాటు రెండో బ్లడ్ బ్యాంకు పరకాలలో ప్రారంభం చేసుకున్నామని అన్నారు. రెడ్ క్రాస్ లాంటి సొసైటీల ద్వారా రక్తదాన శిబిరాల నిర్వహణతో రక్త నిధికి చేరుతుందని అన్నారు. పరకాలలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలతో పాటు భూపాలపల్లి వరకు ఉపయోగపడుతుందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ పరకాల సివిల్ ఆసుపత్రికి అనుసంధానమై ఉంటుందన్నారు. ఈ సెంటర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజానికి ఉత్తమ సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, సిహెచ్సి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, ప్రతినిధులు బొమ్మినేని పాపిరెడ్డి, ఇ.వి. శ్రీనివాసరావు, డాక్టర్ సంధ్యారాణి, వేణుగోపాల్, డాక్టర్ శేషు మాధవ్, రమణారెడ్డి, ఇతర సభ్యులతో పాటు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన సాగును విస్తృతంగా అభివృద్ధి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, మే 23 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నిర్వహించిన ఉద్యానవన శాఖ జిల్లా స్థాయి కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా హార్టికల్చర్ అధికారిణి సంగీత లక్ష్మి , జే డి అగ్రికల్చర్ అధికారిణి అనురాధ, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ పి డి కౌసల్య దేవి గార్లు పాల్గొని జిల్లాలో సాగు చేసే పండ్లతోటలు మరియు కూరగాయల సాగు విస్తీర్ణం పై సంబంధిత అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి సమీక్షించడం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-2026 వార్షిక ప్రణాళిక వివిధ పథకాల ద్వారా రాష్ట్ర స్థాయి నుంచి కేటాయించబడిన వార్షిక ప్రణాళికను ఆమోదించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగు పండ్లతోటలతో మల్చింగ్, బిందు సేద్యం, స్టేట్ వెదురు మిషన్ వంటి పథకాలకు ఉద్యానవన శాఖహొందిస్తుందని ఇట్టి రాయితీలను ఉత్సాహవంతులైన రైతులకు అందించి హార్టికల్చర్ సేద్యం పెంచేందుకు కృషి చేయాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయాన్ని ఆధునీకరించి, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యానవన సాగును విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుత హార్టికల్చర్ పంటల విస్తీర్ణాన్ని 32 వేల ఎకరాలనుండి 50 వేల ఎకరాలకు పెంచేందుకు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఉద్యానవన సాగు ప్రాధాన్యత అంశాలను వివరిస్తూ హార్టికల్చర్ పంటలు (పండ్లు, కూరగాయలు, పూలు, మందుల మొక్కలు) సాంప్రదాయ పంటల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను ఎంపిక చేసుకోవాల్సిందిగా సూచించారు. తక్కువ నీటి వినియోగంతో అధిక ఉత్పత్తిని సాధించవచ్చునని, మార్కెట్ డిమాండ్ ఉన్న విలువైన పంటల సాగుతో రైతులకు స్థిర ఆదాయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పంట వైవిధ్యీకరణ పంటలు

రైతులు కేవలం ధాన్యం, పత్తి వంటి పంటలకే పరిమితమవకుండా పండ్లు (మామిడి, సీతాఫలం, బొప్పాయ, అరటి, డ్రాగన్ ఫ్రూట్), తదితర పంటలే కాకుండా కూరగాయలు సాగు చేయాలని సూచించారు. మైక్రో ఇరిగేషన్ పద్ధతుల వినియోగం పై వివరిస్తూ నీటి వినియోగాన్ని తగ్గించేందుకు డ్రిప్ మరియు స్పింక్లర్లు,పద్ధతులను ప్రోత్సహించాలని అన్నారు. పరిశ్రమ అనుసంధానం విషయానికి వస్తే ఉత్పత్తి అయిన పంటలకు ధర లభించేలా ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేలా మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నాణ్యమైన మొక్కల నర్సరీలను ఏర్పాటుచేసి, రైతులకు సరైన సమయంలో మొక్కల పంపిణీ చేపట్టాలని సూచించారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పండించే వివిధ పంటల వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించడమైనది. ఈ కార్యక్రమంలో నాబార్డ్ ఏజీఎం రవి, కెవికె మామునూర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న , ఉద్యానవన శాఖ అధికారులు సిహెచ్ రాకేష్ , జ్యోతి, తరుణ్ , అరుణ, తిరుపతిలతో పాటు రైతులు దేవేందర్ కుమార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కొనుగోలు ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలి

**విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదు**

**ఇళ్ల పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా, మే 23 (తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, విత్తనాలకు అధిక ధరలకు విక్రయించరాదని, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. శుక్రవారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని ఈరవెన్ను, గూడూరు గ్రామాల పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్ లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఈ రెండు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తిచేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అలాగే కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడారు. కేంద్రానికి ధాన్యాన్ని తీసుకొచ్చి ఎన్ని రోజులు అయింది? తేమ శాతం ఎంత ఉంది? కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? వడ్ల తూకం సరిగా వేస్తున్నారా? అని ఆరా తీశారు. అనంతరం అదే మండల (పాలకుర్తి) కేంద్రంలో ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, అలాగే శ్రీ సుధ ఫెర్టిలైజర్స్ దుకాణాలను సందర్శించి, కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో విత్తనాల క్రయవిక్రయాల రికార్డులు, కంపెనీల పత్రాలు, విత్తన ప్యాకెట్లపై లేబుల్స్, వ్యాపార లైసెన్స్, కొనుగోళ్ల రిజిస్టర్ లను, స్టాక్ నిల్వలతో కూడిన ధరల పట్టిక బోర్డును పరిశీలించారు. రైతులు అధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసిన తర్వాత విధిగా రైతు సంతకంతో కూడిన రసీదును ఇవ్వాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని, అలా చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే విధంగా దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేసిన పలువురు రైతులకు తానే స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఎక్కడ కొన్నారు? ఎంతకు కొన్నారు? విత్తనాలకు అదనంగా నగదు ఏమైనా చెల్లించారా? ఈ విత్తన రకమే అని ఎలా తెలిసింది? గత సీజన్ లో ఏం వేశారు? రాబడి ఎంత వచ్చింది? బీటీ 3 రకం విత్తనాల అమ్మకాలు ఎక్కడైనా జరుగుతున్నాయా? అలాంటి వాటిని కొనుగోలు చేశారా? వంటి వివరాలను అడిగారు. ఈ మేరకు రైతులు స్పందిస్తూ.. ఆగ్రోస్, శ్రీ సుధ దుకాణాల్లో కొనుగోలు చేశామని, నాలుగు, ఐదు రకాల విత్తనాలు తీసుకున్నామని, మొత్తం రూ. 900, రూ. 1150కు కొనుగోలు చేశామని, పక్క రైతులు వాడారని, దిగుబడి బాగా వచ్చిందని, అందుకే ఆ రకమే కొనుగోలు చేశామని, గత సీజన్ లో కూడా రాబడి అధికంగా వచ్చిందని, అదనంగా నగదు అసలు చెల్లించలేదని, బీటీ 3 రకం విత్తనాలు ఎక్కడా కూడా లేవని రైతులు కలెక్టర్ కు వివరించారు. అందుకు గాను బీటీ 3 విత్తనాలు ఎక్కడా కూడా ఉపయోగించడానికి వీల్లేదని, అవి ఇంకా ప్రభుత్వ ఆమోదం పొందలేదని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వారి గ్రామాల్లోని రైతులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని కోరారు. తదనంతరం స్థానిక మండలంలోని బమ్మెర గ్రామ పరిధిలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ క్రమంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల క్షేత్రస్థాయి ధ్రువీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, పక్కా సమాచారం సేకరించాలని, అర్హులను పారదర్శకంగా గుర్తించాలని, వారి వివరాలను ఆన్లైన్ లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపిడిఓ రాములు, ఆర్ఐ రాకేష్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి దరఖాస్తుల విచారణ త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ జిల్లా, మే 23 (తీన్మార్ న్యూస్): భూభారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత రైతులకు నోటీసులు అందించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా నడికూడ మండల తహసిల్దార్ కార్యాలయంలో పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, స్థానిక తహసిల్దార్ రవీందర్ రెడ్డి, సిబ్బందితో భూభారతి దరఖాస్తుల విచారణ ప్రక్రియపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పైలట్ మండలమైన నడికూడ మండలంలోని వివిధ గ్రామాలలో స్వీకరించిన భూభారతి దరఖాస్తుల విచారణ గురించిన వివరాలను అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికా రులు సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ సదస్సులలో వచ్చిన అన్ని అప్లికేషన్లకు నోటీసులు అందించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలన్నారు. విచారణ అనంతరం తగు ఉత్తర్వులు జారీ చేసి వాటి వివరా లను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అప్లికేషన్ల విచారణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అదనపు సిబ్బందిని కేటాయించాలన్నారు. సమీక్ష సమావేశం అనంతరం ఇదే మండలంలోని రాయపర్తి గ్రామంలో భూభారతి దరఖాస్తుల పరిశీలనకు ఏర్పాటు చేసిన విచారణ బృందం చేపడుతున్న విచారణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ గ్రామానికి చెందిన రైతు రాజేశ్వరరావు తో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల విక్రయాలు ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, మే 23 (తీన్మార్ న్యూస్): ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శుక్రవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ లో వరంగల్ జిల్లాలోని రిటైల్ ఎరువుల వ్యాపారులకు కొత్త L1 ఈపాస్ మెషిన్ల కంపెనీ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని డీలర్లకు ఈపాస్ మెషిన్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు అందరూ తప్పనిసరిగా ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఈపాస్ మిషన్ల స్థానంలో కొత్త L1 ఈపాస్ మెషిన్లను పంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎరువుల శాఖ వారు మరియు రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు ఈరోజు 171 ఈపాస్ మెషిన్లను కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారు డీలర్లకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది తెలిపారు. రైతులకు ఎరువుల పంపిణీ పారదర్శకంగా సాగేందుకు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఆధునిక సాంకేతికత వినియోగం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. “ఈ-పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందని. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, సరైన రేట్లకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. డీలర్లు నిబంధనల ప్రకారం మెషిన్లను ఉపయోగించి సరఫరా జరపాలని తెలిపారు. “ఈ-పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, వ్యవసాయ సహాయ సంచాలకులు కే దామోదర్ రెడ్డి , జి నర్సింగం, వ్యవసాయ అధికారి రవీందర్ , టెక్నికల్ ఏవో కృష్ణారెడ్డి , కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ జోనల్ మేనేజర్ సుజన్ కుమార్ , సుమన్ రెడ్డి , కోరమండల్ కంపెనీ సిబ్బంది మరియు వరంగల్ జిల్లాలోని ఎరువుల రిటైల్ డీలర్లు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగానికి మూల స్తంభాలు






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 23 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యా రంగాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాలని, వారు పాఠశాల నాయకులుగా ఉపాధ్యాయులకు అకాడమిక్ మార్గదర్శకత్వం వహిస్తూ విద్యార్థిని విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథంతో ఉంటూ నాణ్యమైన విద్యను పిల్లలకి అందించడంలో నిజమైన నాయకులుగా ఎదగాలని సూచించారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు మనసుపెట్టి పనిచేస్తే సాధించలేని కార్యం ఏది ఉండదని, పాఠశాలలో సమాజ భాగస్వామ్యం పెంచుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో తమ పాత్ర పోషించాలని కోరారు. అంతకుముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత పాల్వంచలో జరుగుతున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించి మనుషుల నివాసానికి అనుకూలమైన ఈ భూగ్రహాన్ని రక్షించడంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని జీవశాస్త్రం చదవటం అంటే కేవలం డాక్టర్ గా స్థిరపడటం అనే ఒక అపోహ నుండి బయటపడి ఎన్నో వినూత్నమైన కోర్సులను అధ్యయనం చేస్తూ మానవాళికి అవసరమైన సహజ సిద్ధమైన ఆహార పదార్థాలను మొక్కల ద్వారా అందించడం ఒక ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో వినియోగించి విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ఉద్భోదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జీవశాస్త్ర శిక్షణా కేంద్ర ఇంచార్జ్ ఏ. పద్మలత, రాష్ట్ర పరిశీలకులు శ్రీహరి, రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

### రేవంత్ బండారం బట్టబయలైందన్న కేటీఆర్



**హైదరాబాద్, మే 23:** నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరును ఇడి ప్రస్తావించడంతో సిఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఇడి నమోదు చేసిన చార్జిషీట్‌తో సిఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైందని అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందని పేర్కొన్నారు. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సిఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఇడి కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని దుయ్యబట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి, పొంగులేటి తరహాలో చీకట్లో బిజెపి పెద్దల కాళ్లు పట్టుకుంటారా..? అని నిలదీశారు. ఇడి కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా.. లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికల మైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సిఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటు-న్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అటెన్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ ఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయయని వ్యాఖ్యానించారు. కమిషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పారు. 30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎంఎల్ఎ అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టు-కుంటోందని విమర్శించారు. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ-చేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండిందని వ్యాఖ్యానించారు. చివరికి ధర్మం గెలుస్తుంది..జై తెలంగాణ..జై కెసిఆర్ అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.



# కవిత లేఖపై స్పందించాల్సిన అవసరం లేదు

### డాడీ.. డాటర్ వ్యవహారంతో మాకేం పని

### కుటుంబ పార్టీలతో దేశానికి నష్టం: కిషన్ రెడ్డి

**హైదరాబాద్, మే 23:** కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ పూర్తి అంతర్గత విషయం అని.. దానికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్న ఆయన.. అలాంటి పార్టీలో ఇలాంటి ఘటనలు జరగడం మామూలే అని పేర్కొన్నారు. డాడీ-డాటర్ ఉత్తరం ఓ డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత ఎందుకు ఉత్తరం రాశారు తనకు తెలియదని.. కానీ, కెసిఆర్, కవితల మధ్య మాటలు లేవని ఉత్తరం ద్వారా తెలిసిందని పేర్కొన్నారు. కుటుంబ పార్టీలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. కెసిఆర్ సొంతపార్టీ ఎమ్మెల్యేలనే దగ్గరకు రానివ్వరని కిషన్ రెడ్డి తెలిపారు. 14 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న తనకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కేంద్రమంత్రి అయ్యాక కూడా కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. పార్టీ కేడర్‌ను కెసిఆర్ కలవట్లేదని స్వయంగా కవిత తనతో చెప్పిందని, బిఆర్ఎస్ పార్టీ డాడీ, డాటర్, సన్, సన్-ఇన్ లా.. పార్టీ అని విమర్శించారు. ఇకపోతే సైనికులను కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని, దేశం ప్రశాంతంగా ఉందంటే సైనికులే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..2018 ఎన్నికలప్పుడే బిఆర్ఎస్ పొత్తు అంటే వ్యతిరేకించామని, రాజకీయంగా మమ్మల్ని తిట్టండి, సైనికులను కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్జికల్ స్ట్రైక్ పై మాజీ సిఎం కెసిఆర్, కవిత ఆధారాలు అడిగారని అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే మేడిగడ్డపై సీబీఐ విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బీటలు వారుతున్న పరిస్థితిలో కాంగ్రెస్ కు తెలివి వచ్చిందని.. సీబీఐ విచారణకు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడుగా తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పార్టీలు ప్రజల కొంపలు ముంచుతాయన్నారు. ఆ ఉత్తరం ఓ డ్రామా.. డాడీ డాటర్‌ల మధ్య మాటలు లేవని ఇప్పుడే తెలిసిందన్నారు. ఆ పార్టీ గురుంచి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ పార్టీ కి భవిష్యత్తు లేదని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయం అని ప్రజలు అనుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు... రేవంత్ రెడ్డి సర్టిఫికెట్ కోసం తాను పని చేయడం లేదని.. తాను దుప్పటి కప్పుకుని పడుకుంటానని... రేవంత్ రెడ్డి ఏమీ కప్పుకుని పడుకుంటారు... నాకైతే తెలియదని వ్యాఖ్యానించారు. నక్సలైట్ ఎన్‌కౌంటర్లపై కిషన్ రెడ్డి మాట్లాడారు. టెర్రరిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వ్యక్తిని నేను. నక్సలైట్లతో చాలాసార్లు చర్చలు జరిగాయి. చాలా మంది బయటకు వచ్చారు.. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు అయ్యారు. హింసకు తావులేదు. జనజీవన స్రవంతి లోకి రావాలని మేము కోరుతున్నాం. తుపాకిల ద్వారా హింస ద్వారా ఏమీ సాధించలేరుని వ్యాఖ్యానించారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు... ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం దృష్టి సారించి పూర్తిగా చేయాలని కోరుతున్న. 53 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం రాష్ట్రంతో ఒప్పందం. ఇంకా అదనంగా తీసుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది.. ధాన్యం సేకరణ లో రాష్ట్ర ప్రభుత్వం పై నయా పైసా భారం పడదు. అదనపు సెంటర్ లు అయినా ఓపెన్ చేసి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరుగుతాయనే నమ్మకం నాకు లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన బీజేపీ సిద్ధమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఢిల్లీకి రేవంత్ కప్పం కడుతున్నారని పునరుద్ఘాటించారు.

# నేనే లేఖ రాసా

### అయినా అది ఎలా లీకయ్యిందన్నదే ప్రశ్న

### కెసిఆర్ దేవుడు...ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి

### ఉన్న విషయాలనే లేఖ ద్వారా తెలియ చేశా

### ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మే 23:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రాయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కేసీఆర్‌కు తాను లేఖ రాశానని చెప్పారు. రెండు వారాల క్రితమే తాను లేఖ రాశానని.. ఆ లేఖ ఎలా లీక్ అయ్యిందో తనకు అర్థం కావడం లేదన్నారు. అమెరికా నుంచి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కవితను మీడియా ప్రతినిధులు లేఖ అంశంపై ప్రశ్నించారు. దీనికి స్పందించిన కవిత.. నిజమే ఆ లేఖ తానే రాశానని స్పష్టం చేశారు. ఇదే సమయంలో కొన్ని సంచలన కామెంట్స్ చేశారామె. నేను కేసీఆర్‌కు లేఖ రాశాను. రెండు వారాల క్రితమే కేసీఆర్‌కు లేఖ రాశాను. నా అభిప్రాయాలను లేఖ ద్వారా తెలియజేశాను. కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయిందో తెలియడం లేదు. కేసీఆర్ దేవుడు.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. కేసీఆర్‌కు నేను రాసిన లేఖ బయటకు వస్తే.. పార్టీలో ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటీ-. కేసీఆరే మా నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాం. లేఖ రాయడంలో పర్సనల్ ఎజెండా ఏమీ లేదని కవిత చెప్పుకొచ్చారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ముందుకు పోతుందని వెల్లడించారు. తనకు పార్టీ, కేసీఆర్‌తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులు సంబర పడొద్దని.. వాళ్లకు కోతికి కొబ్బరి చిప్పదొరికినట్టయ్యిందన్నారు. 'నేను నాకొడుకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ పూర్తి చేసుకుని అమెరికా నుంచి వెళ్లి వచ్చే లోపల మరేదో లేఖ లీకైందని చెప్పి గత రెండు మూడు రోజులుగా హంగామా జరుగుతున్నట్లు- తెలుస్తోంది. ఈ సందర్భంగా నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. రెండు వారాల కిందట కేసీఆర్‌కి లేఖ రాయడం జరిగింది. గతంలో కూడా నా అభిప్రాయాలను కేసీఆర్‌కు లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సారి కూడా లేఖ రాశాను. నేను మొన్ననే చెప్పాను. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయి అని. చెప్పిన కొద్ది రోజుల్లోనే నేను అంతర్గతంగా కేసీఆర్ కి రాసిన ఉత్తరం బహిర్గతం కావడంతో పార్టీలో ఏం జరుగుతుందో అన్నది మనమందరం ఆలోచించాల్సిన విషయం. నేను వేరే విషయాలు ఏం చెప్పలేదు. నేను కేవలం పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్న నాయకులందరూ అనుకుంటున్న విషయాలు దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటు-న్న విషయాలను మాత్రమే నేను పెద్ద ఎత్తున చెప్పడం జరిగింది. తనకు ఎలాంటి పర్సనల్ ఎజెండా లేదు. తనకు వ్యక్తిగతంగా ఎవరి మీద ద్వేషం లేదు. ఎవరి మీద ప్రేమ లేదు. కానీ నేను రాసిన లేఖ. అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే దీని వెనుక ఉన్నది ఎవరు అనేది ఆలోచించుకోవాల్సిన విషయమని కవిత వ్యాఖ్యానించారు.

# భారత గగనతలంపై నిషేధం పొడిగింపు

### పాక్ విమానాలకు మరో నెల నో ఎంట్రీ

**న్యూఢిల్లీ, మే 23:** పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ దేశానికి చెందిన విమానాలు భారత గగనతలాన్ని వినియోగించకుండా కేంద్రం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఆ గడువు ముగుస్తున్న వేళ నిషేధాన్ని పొడిగిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 23 వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని తాజాగా వెల్లడించింది. ఈ మేరకు పౌరవిమానయాన శాఖ ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం పాకిస్థాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలతోపాటు-, ఆ దేశ సైనిక విమానాలు, లీజుకు తీసుకున్న విమానాలు కూడా భారత గగనతలంలో ప్రవేశించడానికి వీల్లేదు. భారత్ విమానాలపై విధించిన నిషేధాన్ని గురువారం పాకిస్థాన్ పొడిగించిన నేపథ్యంలో భారత్ కూడా ఆ దిశగా చర్యలు చేపట్టింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ విమానాలు తమ గగనతలం వినియోగించకుండా ఏప్రిల్ 23న పాకిస్థాన్ నిషేధం విధించింది. అక్కడికి వారం రోజుల తర్వాత భారత్ కూడా పాక్ విమానాలపై నిషేధం విధించింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ నిబంధనల ప్రకారం ఒక నెల కంటే ఎక్కువ రోజులు గగనతలం వినియోగించకుండా అడ్డుకోవడం కుదరదు. దీంతో ఇరుదేశాలూ నిషేధం గడువును పొడిగించాయి.

# రష్యాకు చేరుకున్న భారత ఎంపీల బృందం

### కనిమొళి సారథ్యంలో విమానంలో మాస్కో చేరిక

### మధ్యలో డ్రోన్ దాడులతో విమానానికి అంతరాయం

**న్యూఢిల్లీ,మే 23:** భారతదేశ ఎంపిల బృందం వెళ్లుతున్న ప్రత్యేక విమానం మార్గమధ్యంలో డ్రోన్ దాడికి గురైంది. పహల్గాం ఉగ్రదాడి , ఇందుకు ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర తరువాత కేంద్ర ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో పాకిస్థాన్ నిజరూపాన్ని తెలియచేసేందుకు సంకల్పించింది. దేశంలోని పలు రాజకీయ పార్టీల ఎంపిలతో కూడిన బృందాలు వేర్వేరుగా బయలుదేరాయి. కాగా డిఎంకె నాయకురాలు, ఆ పార్టీ ఎంపి , కరుణానిధి కుమార్తె కనిమొళి నాయకత్వంలోని ఎంపిల బృందం వెళ్లుతున్న విమానానికి తృటిలో ముప్పు తప్పింది. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిందని డిఎంకె ఎంపి సన్నిహిత వర్గాలు చెన్నైలో తెలిపాయి. డ్రోన్ దాడితో విమానం గాలిలో చాలా సేపు చక్కర్లు కొట్టింది. పైలట్ ఇతర సిబ్బంది అతికష్టం మీద దీనిని అదుపులోకి తీసుకువచ్చింది. ఈ క్రమంలో మంప్పావు గంట ఆలస్యంతో విమానం మాస్కో అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. తమ ఎంపి ఇతరులు సురక్షితంగా కిందకు దిగారని పార్టీ వర్గాలు శుక్రవారం తెలిపాయి. పాక్ ఉగ్రవాద ఊతం, దుందుడుకు చర్యలను అంతర్జాతీయ సమాజానికి తెలియచేసేందుకు ఖరారు చేసిన ఎంపిల బృందాల పర్యటనలో భాగంగా కనిమొళి టీం తొలి దశలో బయలుదేరింది. అయితే రష్యా గగనతలం రాత్రి ఎక్కువగా భీకర దాడులతో దద్దరిల్లింది ఉక్రెయిన్‌తో ఘర్షణల నేపథ్యంలోనే ఈ డ్రోన్ల మెరుపుదాడులు చాలా సేపటివరకూ జరిగాయి. ఈ దశలోనే రష్యా గగనతలం పైకి వచ్చిన ఎంపిల విమానం తాకిడికి గురైంది. అయితే ఈ డ్రోన్లు పెద్దగా శక్తివంతం కాకపోవడంతో విమానానికి ఎటువంటి నష్టం వాటిల్లలేదు. సురక్షితంగా మాస్కోలోని డోమోడెవోవా విమానాశ్రయానికి చేరిన ఎంపిల బృందానికి రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. తరువాత వారిని సురక్షిత ప్రాంతంలోని ఓ తీసుకువెళ్లారు. ఈ బృందంలో ఎస్‌పి ఎంపి రాజీవ్ రాయ్, ఎన్‌సి ఎంపి మిమాన్ అల్తాఫ్ అహ్మద్, బిజెపి ఎంపి కెప్టెన్ బ్రిజెష్ చౌత, ఆప్ ఎంపి అశోక్‌కుమార్ మిత్తల్ , కొందరు రాయబారులు ఉన్నారు. పఃన రాత్రంతా గంటల తరబడి జరిగిన ఉక్రెయిన్ డ్రోన్ల దాడితో రష్యా అధికారులు వెంటనే స్పందించారు. ఈ క్రమంలో పలు విమానాల రాకపోకలను నిలిపివేశారు. మొత్తం మీద 153 విమానాల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితి సమీక్షించుకుని తాము తాత్కాలిక విమాన యాన ఆంక్షలకు దిగినట్లు- అధికారులు తెలిపారు. పలు విమానాశ్రయాలను కొద్ది సేపు మూసివేశారు. మాస్కోకు రావల్సిన విమానాలను వేరే ప్రాంతాలకు తరలించారు. డ్రోన్ల దాడులు, విమానాల రాకపోకలపై ప్రభావం గురించి అధికార వర్గాలు పెద్దగా స్పందించారు. నిర్థిష్ట కారణాలను తెలియచేయలేదు. భారత పార్లమెంటేరియన్లతో కూడిన బృందం తొలి విడత పర్యటనలో అపశృతి అధికార వర్గాలలో కలవరానికి దారితీసింది. దాడులలో విమానానికి ఎటువంటి ముప్పు తలెత్తకపోవడం పట్ల అంతా ఊపిరి పీల్చుకున్నారు. టర్కీ దౌత్యంతో ఉక్రెయిన్, రష్యా మధ్య ఇటీవలే జరిగిన శాంతి చర్చలలో ఎటువంటి సత్ఫలితం లేదనే విషయం ఇప్పుడు మాస్కో చుట్టు-పక్కల ఉక్రెయిన్ సాగించిన డ్రోన్ల దాడులతో తేటతెల్లం అయింది. ప్రత్యేకించి మాస్కోకు 400 కిలోమీటర్ల దూరంలోని ఎలెట్స్ పట్టణం భారీ సంఖ్యలో డ్రోన్ల దాడికి గురైందని ఆర్టీవిఐ న్యూస్ పోర్టల్ తెలిపింది. కనిమొళి సారథ్య బృందం రష్యాలోని పలువురు ఉన్నతాధికారులతో, రాయబారులతో , మేధోవర్గంతో మాట్లాడుతుంది.

# పదవీవిరమణ రోజూ 11 తీర్పులు

### చరిత్ర సృష్టించిన జస్టిస్ ఓకా



**న్యూఢిల్లీ, మే 23:** సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎఎస్ ఓకా చరిత్ర సృష్టించారు. తన పదవీ విరమరోజు సాంప్రదాయాల్ని పక్కనపెట్టి పనే పరమావధి అని చేసి చూపించారు. ఎంతో ప్రేమ ఉన్న తన తల్లిని కోల్పోయి ఒక్క రోజు కూడా గడవగముందే కోర్టుకు హాజరయ్యారు. అంతేకాదు, ఏకంగా చివరి రోజున 11 తీర్పులు ఇచ్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓకా శుక్రవారం పదవీ విరమణ చేయబోతున్నారని బార్ అండ్ బెంచ్ ప్రకటించింది. దీనికి ముందు రోజు ముందు ఓకా తన తల్లి చనిపోవడంతో అంత్యక్రియలకు హాజరు కావడానికి ముంబైకి బయలుదేరి వెళ్లారు. ఒక్క రోజులోనే ఢిల్లీకి తిరిగివచ్చి కోర్టుకు హాజరయ్యారు. పదవీ విరమణ రోజున పని చేయకూడదనే సంప్రదాయాన్ని పక్కనపెట్టి జస్టిస్ ఓకా తన సాధారణ బెంచ్‌లో భాగంగా 11 తీర్పులు వెలువరించారు. తర్వాత చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌తో కలిసి ఉత్సవ బెంచ్‌కి వెళ్లారు. ఈ వారం ప్రారంభంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన ఓకాకు సుప్రీంకోర్టు అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ అభినందన సభ ఏర్పాటు చేసింది. ఆ సభలో జస్టిస్ ఓకా మాట్లాడుతూ చివరి రోజున పని చేయకూడదనే సంప్రదాయంతో తాను ఏకీభవించనని సభా ముఖంగా ప్రకటించారు. పదవీ విరమణ చేసే న్యాయమూర్తి చివరి రోజున పని చేయకూడదనే సుప్రీంకోర్టులో అనుసరించే ఒక సంప్రదాయాన్ని నేను ఆమోదించను. ఆ సంప్రదాయాన్ని వదిలించు కోవడానికి మనకు కొంత సమయం పడుతుంది, కానీ కనీసం చివరి రోజున నేను రెగ్యులర్ బెంచ్‌లో కూర్చుని కొన్ని తీర్పులు ప్రకటించడంలో నాకు సంతృప్తి ఉందని ఆయన చెప్పారు.



# చిన్న గల్లీలు.. పెద్ద ప్రమాదాలు!

వేసవి అనగానే ఎక్కడో ఒకచోట పెద్ద అగ్నిప్రమాదం అన్నది చూస్తూనే ఉన్నాం. గత నాలుగైదేళ్ల అనుభవాలు చూస్తే, అగ్నిప్రమాదాలు జరగడం సర్వసాధారణంగా మారింది. అప్పటికప్పుడు సహాయక చర్యలు తీసుకోవడం మినహా పెద్దగా ముందస్తు చర్యలు శూన్యం. ఇకపోతే ప్రమాదాలు మానవ తప్పిదాలే అన్నది తెలుసుకోవాలి. ఇందులో ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టలేం. కాకపోతే ప్రమాదాలకు కారణాలను వెతికి నివారణ చర్యలు సూచించాల్సింది ప్రభుత్వమే. నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే ప్రమాదాలకు కారణమని గుర్తించాలి. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి. అయితే ఎక్కువ ప్రమాదాలు చెత్తా చెదారం, పాతభవనాలు, గ్యాస్ పేలుళ్లు, ప్లాస్టిక్ సామాన్య గోడౌన్లలోనే జరుగుతున్నాయి. దీనికి కేవలం ప్రజల నిర్లక్ష్యంగానే చూడాలి. హైదరాబాద్ గుల్జార్ హౌజ్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది. ఇది కేవలం వారి తప్పిదమే కారణమని తెలుసుకోవాలి. ప్రమాదం జరిగినప్పుప్పుడు అగ్నిమాపక సిబ్బంది వెళ్లడానికి కూడా వీలులేని ఇరుకు మెట్లను చూడవచ్చు. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. ప్రమాదం జరిగినప్పుడు వెళ్లడానికి వీలు లేనంత ఇరుకుగా మెట్ల మార్గాలు ఉంటున్నాయి. వీటిపై మళ్లీ పై అంతస్థులు అనధికారికంగా నిర్మిస్తున్నారు. ఇలాంటివి నిరోధించే వీలుంది. ఇలాంటి భవనాలను గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే నివసిస్తున్న వారి నిర్లక్ష్యం కనిపిస్తుంది. భవనాల్లో ఎప్పుడో వేసిన విద్యుత్ తీగలు వేలాడుతుంటాయి. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, వాటిపై అధిక లోడు పడేలా ఎసిలు, ఫ్రిజ్‌లు, ఇతర గృహోపకరణాలు ఉపయోగించడం చూడవచ్చు. తాత్కాలిక మరమ్మతులతో షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది. ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడంతో పాటు మనుషుల నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి. ప్రధానంగా లోడును పట్టించు కోకుండా ఉపయోగించే విద్యుత్ కారణంగా వైర్లు తగలబడి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. పాతబస్తీ లాంటి చోట వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనాన్ని వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాలకు కారణంగా చూడాలి. హైదరాబాద్ పాతబస్తీ తిరిగి చూస్తే...ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో అస్తవ్యస్థంగా ఉంటాయి. ఇక్కడ గల్లీలు కూడా ఇరుకుగా ఉండి రాకపోకలకు ప్రతిబంధకంగా ఉన్నాయి. దీనికితోడు దొంగకరెంట్ వాడకం కూడా ఎక్కువే. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది. ఇవన్నీ సవరించాల్సి ఉంది. ఇలాంటి వీధుల్లో ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి అనువుగా ఉండడం లేదు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సకాలంలో వాహనాలు చేరుకున్నా..గల్లీల్లో వెళ్లలేక పోవడంతో అవి పెద్ద ప్రమాదాలుగా మారుతున్నాయి. మంటలను నియంత్రించ లేక పోతున్నారు. అక్రమ నిర్మాణాలతో పాటు ఆక్రమణలు కూడా పాతబస్తీలో ఎక్కువే. ప్రమాదాలు జరిగితే ప్రాణాలను కాపాడే అవకాశాలను తక్కువేనని గుల్జార్ హౌజ్ ప్రమాదం గుర్తు చేసింది. ఎందుకంటే అక్కడ ఇరుకైన భవనంలో ఈ ప్రమాదం జరిగింది. కేవలం పొగతో ఊపిరాడ్ సగం జనం చచ్చారు. ప్రజలు తమకున్న చిన్న ఇంటిపై మరో అంతస్తు నిర్మించుకుంటున్నారు. మనిషి దూరేంత సందులో మెట్లు కడుతున్నారు. ఇలా చేయడం వల్ల ప్రమాదాలను నిరోధించలేకపోతున్నారు. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, అగ్నిప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా ప్రమాదాల తీవ్రతను పెంచుతున్నాయి. వాణిజ్య, నివాస, పారిశ్రామిక, ప్రభుత్వ భవనాలకు తప్పనిసరిగా నిర్ణీత కాల వ్యవధిలో అగ్నిప్రమాదాలకు సంబంధించి ఆడిట్‌లు నిర్వహించాలి. భవనాల యజమానులు, ఆపరేటర్లు, నిర్వాహకులు తమ ప్రాంగణాలలో అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రమాణాలను పాటించే బాధ్యతను చట్టపరంగా చేయగలగాలి. విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను క్రమం తప్పకుండా తనిఖీ నిర్వహణ చేయడం విధిగా మారాలి. ప్రమాదం జరిగినప్పుడు సురక్షితంగా ఎలా బయటపడాలి వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా పాతబస్తీలో జరిగిన ఈ ఘటనతో నగరంలో అనేక చోట్ల ఇలాంటి ఇరుకైన భవనాల కోసం అసవరమైతే డెమో నిర్వహించాలి. నిరంరాయంగా ప్రజలను అప్రమత్తం చేసేలా అధికారులు తనిఖీలు నిర్వహించడం కూడా అవసరమే. ఇది ఒక్క పాతబస్తీకే పరిమితం కారాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అగ్నిప్రమాదాలపై ప్రజల్లో అవగాహనను పెంచాలి.

# నీటిని ఆపేస్తే.. ఊపిరి తీస్తాం

## పాక్ ఆర్మీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ తాజా వ్యాఖ్యలు

**ఇస్లామాబాద్, మే 23:** భారత్‌ను ఉగ్రవాదులు ఎలా రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారో.. అదే తరహాలో పాక్ మిలటరీ అధికారులు సైతం వ్యాఖ్యలు చేస్తున్నారు. ఉగ్రవాదుల భాషనే అక్కడి సైనికాధికారులు ఉపయోగిస్తున్నారు. తాజాగా పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి అదే రీతిలో వ్యవహరించారు. భారత్‌పై ఆగ్రహాన్ని ఆయన తన మాటల్లో వ్యక్తపరిచారు. గురువారం పాకిస్థాన్‌లోని ఒక యూనివర్సిటీలో అహ్మద్ షరీఫ్ చౌదరి ప్రసంగిస్తూ.. మీరు మా నీటిని నిలిపి వేస్తే.. మేము మీ ఊపిరిని ఆపేస్తామంటూ భారత్‌కు వ్యతిరేకంగా కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలు దాదాపుగా లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ చేసిన వ్యాఖ్యలను పోలి ఉన్నాయి. పాక్ మిలటరీ ప్రతినిధి చేసిన ఈ వ్యాఖ్యలు భారత్‌ను బెదిరించినట్లుగా ఉందనే ఓ చర్చ సైతం సాగుతోంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయాల్లో సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ఒకటి. ఈ నిర్ణయం తీసుకున్న అనంతరం ఇదే రీతిలో దాదాపుగా ఇదే తరహాలో లష్కరే తోయిబా చీఫ్ స్పందించిన విషయం విదితమే. పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకే పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి అహ్మద్ షరీఫ్ చౌదరి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దాయాదితో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలని న్యూఢిల్లీ నిర్ణయించుకున్న విషయం తెలిసిందే.



దీనిపై పాక్ నేతలు స్పందిస్తూ పలుమార్లు భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. తాజాగా పాకిస్థాన్ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి మాట్లాడుతూ భారత్‌పై ప్రేలాపనలు పేలారు. పాక్‌లోని ఓ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అహ్మద్ షరీఫ్ ప్రసంగిస్తూ..'భారత్ మాకు వచ్చే నీటిని అడ్డుకుంటే అక్కడి ప్రజల ఊపిరి ఆపేస్తాం. సింధూ నదిలో జలాలకు బదులుగా వారి రక్తం పారుతుంది' అని అన్నారు. ఆయన వ్యాఖ్యలను అఫ్ఘాన్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మరియం సోలైమాంఖిల్ తీవ్రంగా ఖండించారు. దేశానికి చెందిన ఓ సైనికాధికారి ఇలా మాట్లాడటం సరైన చర్య కాదని అన్నారు. లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్ సింధూ నది గురించి మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అన్నారు. 'కశ్మీర్‌లో డ్యాం నిర్మించడం ద్వారా పాక్‌కు నీళ్లు ఆపేస్తామని మీరంటున్నారు. పాక్‌ను నాశనం చేయాలని, చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా ప్రణాళికలను విఫలం చేయాలని కోరుకుంటున్నారు. కానీ మీరు నీళ్లు ఆపేస్తే.. నదుల్లో మళ్లీ రక్తం పారుతుంది' అని అతడు అన్నాడని గుర్తు చేశారు. పాక్ అధికారులు అక్కడి ఉగ్రవాదుల స్క్రిప్ట్‌ను చదువుతున్నట్లు ఉందని పేర్కొన్నారు. 1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూదిల్లీ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. దీంతో పాక్ నేతలు భారత్‌పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. పాక్ మాజీ విదేశాంగ మంత్రి భిలావల్ భుట్టు , పాక్ రక్షణ మంత్రి సైతం ఇటీవల ఈ విషయంలో భారత్‌పై నోరు పారేసుకున్నారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. గతంలో లష్కరే తయ్యిబా ఉగ్రవాది సైతం ఇవే వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్.. ఈ ఘటన వెనుక ఉందనేందుకు కీలక సాక్ష్యాధారాలను భారత్ సంపాదించింది. దీంతో ఆ మరునాడే సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించింది.




# మైసూర్‌పాక్‌లో పాక్ మాయం !

## ఇక స్వీట్లల్లో పాక్ స్థానంలో శ్రీ చేరిక

## మైసూర్ శ్రీగా స్వీటుకు నామకరణం

**జయపుర, మే 23:** మైసూర్ పాక్‌లో పాక్ మాయమయ్యింది. దాని స్థానంలో శ్రీ వచ్చిచేరింది. ఇప్పుడు మైసూర్ పాక్ స్వీటుకాస్తా మైసూర్ శ్రీగా మారింది. వినడానికి ఆశ్యర్యంగా ఉన్నా..ముమ్మాటికీ నిజం. పాక్ అనే శబ్దం లేకుండా స్వీట్ల పేర్లన్నీ మారాయి. చివరన అన్నింటికీ శ్రీ చేరింది. పహల్గాం ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్‌పై యావత్ భారతీయులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న ఆ దేశాన్ని అంతర్జాతీయ సమాజంలో ఏకాకిని చేయాలన్న డిమాండ్లు వినిపించాయి. ఇదే సమయంలో నెట్టింట మరో చర్చ మొదలైంది. మైసూర్‌పాక్ పేరును మార్చాలని కొందరు సోషల్‌మీడియాలో ప్రతిపాదనలు చేశారు. కొందరైతే మరో అడుగు ముందుకేసి దీనిపై మీమ్స్ కూడా చేశారు. ఈ డిమాండ్ ఓ వ్యాపారికి బాగా నచ్చేసింది. అందుకే తమ దుకాణంలో విక్రయించే స్వీట్లలో 'పాక్' పదాన్ని తీసేసి కొత్త పేర్లు పెట్టారు. మైసూర్ పాక్ ను 'మైసూర్ శ్రీ'గా మార్చేశారు. రాజస్థాన్‌లోని జైపుర్‌లో గల ప్రముఖ 'త్యోహార్ స్వీట్స్' యజమాని ఈమేరకు తమ దుకాణంలో మార్పులు చేశారు. మైసూర్ పాక్‌తో పాటు–.. మోతీ పాక్, ఆమ్ పాక్, గోండ్ పాక్ పేర్లను మార్చి.. మైసూర్ శ్రీ, మోతీ శ్రీ, ఆమ్ శ్రీ, గోండ్ శ్రీ అని కొత్త పేర్లు పెట్టారు. స్వర్ణ భాషం పాక్, చాందీ భాషమ్ పాక్‌ను కూడా స్వర్ణ శ్రీ, చాందీ శ్రీగా మార్చేశారు. దీనిపై ఆ దుకాణం యజమాని మాట్లాడుతూ.. దేశభక్తి అనేది కేవలం సరిహద్దుల్లో ఉంటే సరిపోదు. ప్రతి పౌరుడికి దేశంపై ప్రేమ ఉండాలి. అందుకే మేం ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. వాస్తవానికి 'పాక్' అనే పదం పాకం నుంచి వచ్చింది. కొన్ని భాషల్లో చక్కర లేదా బెల్లంతో చేసే పదార్థాన్ని కూడా పాకం అని పిలుస్తాం. ఇక్కడ ఈ పదానికి పాకిస్థాన్‌తో సంబంధం లేకపోయినప్పటికీ.. దాన్ని పలికే శబ్దం ఆ దేశాన్ని గుర్తుచేసేలా ఉండటంతోనే పేరు మార్చినట్లు తెలిపారు. 'శ్రీ' అనే పదం శుభానికి సూచికగా పెట్టినట్లు పేర్కొన్నారు. మొత్తానికి ఉత్తరాది మైసూర్ శ్రీ ఇప్పుడు ఫేమస్సానుంది.

# కోటాలోనే ఎందుకీ ఆత్మహత్యలు

## ప్రభుత్వం వీటిని ఎందుకు పట్టించుకోవడం లేదు

## వరుస ఆత్మహత్యలపై నిలదీసిన సుప్రీం ధర్మాసనం



**న్యూఢిల్లీ, మే 23:** రాజస్థాన్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. కోటాలోనే ఇలాంటివి ఎందుకు చోటుచేసుకుంటున్నాయంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది. కోటా, ఐఐటీ– ఖరగ్‌పుర్‌లకు చెందిన ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యల కేసులను విచారించిన జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం.. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది. ఐఐటీ ఖరగ్‌పుర్‌కు చెందిన విద్యార్థి (22) ఆత్మహత్యకు సంబంధించిన కేసును సుప్రీం విచారించింది. మే 4న హాస్టల్ గదిలో ఉరివేసుకొని మరణించగా.. పోలీసులు మాత్రం మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు నమోదుకు నాలుగు రోజులు ఆలస్యం ఎందుకు అయ్యిందని సంబంధిత పోలీసు అధికారిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులను తేలికగా తీసుకోవద్దని, చాలా తీవ్రత కలిగిన అంశాలని పేర్కొంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు సంబంధించి మార్చి 24న ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన న్యాయస్థానం.. ఇటువంటి కేసుల్లో ఎఫ్ఐఆర్ త్వరగా నమోదుచేయడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పోలీసు అధికారి, ఐఐటీ ఖరగ్‌పుర్ తరఫు న్యాయవాది ఇచ్చిన వివరణలపై సుప్రీం ధర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది. కోటాలో నీట్ కు సన్నద్ధమవుతోన్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. గతంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని, ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని నిలదీసింది. సంబంధిత పోలీసు అధికారి విధి నిర్వహణలో విఫలమయ్యారని, కోర్టు ఆదేశాలను ఆయన పాటించలేదని పేర్కొంది. దీనిపై జులై 14 సదరు పోలీసు అధికారి హాజరై వివరణ ఇవ్వాలని సమన్లు జారీచేసింది. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారు? కోటాలోనే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు? ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదని రాజస్థాన్ ప్రభుత్వం తరఫు న్యాయవాదిని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు న్యాయవాది బదులిస్తూ.. ఆత్మహత్యల కేసులను పరిశీలించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

# మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

- తెలుగు రాష్ట్రాల్లో కేసులు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక



**విజయవాడ/హైదరాబాద్, మే 23:** యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఒక డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు– రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు– ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది. ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి–వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.

# ఆర్సీబీకి షాక్ ఇచ్చిన సన్ రైజర్స్!

## ఇషాన్ కిషన్ మాస్ బ్యాటింగ్.. దడ పుట్టించాడు!

లక్నో: ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా నేడు జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆర్సీబీపై అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ముందుగా బ్యాటింగ్ తో రాణించిన హైదరాబాద్ జట్టు, తర్వాత బౌలింగ్ లోనూ తన సత్తా చాటింది. దీంతో 232 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆర్సీబీ 19.5 ఓవర్లలో 189 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్ లో ఆర్సీబీ ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్ (32 బంతుల్లో 62), విరాట్ కోహ్లీ (25 బంతుల్లో 43) అద్భుతంగా ఆడగా.. వారి తర్వాత వచ్చిన మిగతా వారు ఘోరంగా విఫలమయ్యారు. ఫలితంగా బెంగళూరు జట్టు 42 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ ఓటమితో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి జారిపోగా, పంజాబ్ కింగ్స్ రెండవ స్థానానికి చేరుకుంది. హైదరాబాద్ బౌలర్లలో కెప్టెన్ పాట్ కమ్మిన్స్ 3 వికెట్లు తీయగా.., ఇషాన్ మలింగ రెండు వికెట్లు పడగొట్టాడు. ఇక జయదేవ్ ఉనద్కట్, హర్షల్ పటేల్, హర్ష్ దుబే, నితీష్ కుమార్ రెడ్డి తలా ఒక వికెట్ తీశారు.

అంతకముందు, ఆర్సీబీ తాత్కాలిక కెప్టెన్ జితేశ్ శర్మ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. సన్ రైజర్స్ బ్యాటర్లు తమ స్థిరమైన ఆటతీరుతో రాణించారు. ఆర్సీబీ బౌలర్ల లూజ్ డెలివరీలను సమర్థవంతంగా వినియోగించుకున్న అభిషేక్ శర్మ (34), ట్రావిస్ హెడ్ (17) ఆరంభం నుంచే బంతిని దంచేశారు. అనంతరం ఇషాన్ కిషన్ ధాటిగా ఆడి, హెన్రిక్ క్లాసెన్ (24) , అనికేత్ వర్మల (28) తో కలిసి విజృంభించాడు. కిషన్ అద్భుతంగా ఆడి, 48 బంతుల్లో 94 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఐపీఎల్-2025లో తరచూ విఫలమవుతూ వస్తున్న స్టార్ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఎట్టకేలకు గాడిలో పడ్డాడు. భారీ ఇన్నింగ్స్ ఆడాలనే కసితో ఉన్న లెఫ్టాండ్ బ్యాటర్.. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో చెలరేగి ఆడుతున్నాడు. మాస్ బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లకు నరకం చూపిస్తున్నాడు. 28 బంతుల్లోనే 50 పరుగుల మార్క్‌ను అతడు చేరుకున్నాడు. ఇందులో 5 బౌండరీలతో పాటు 2 భారీ సిక్సులు ఉన్నాయి. అడ్డగోలు షాట్లకు వెళ్లకుండా లెక్క వేసి ఆర్సీబీ బౌలర్లను బాదుతున్నాడు ఇషాన్. గత మ్యాచుల్లో చేసిన పొరపాట్లను రిపీట్ చేయకుండా తన బలాన్ని నమ్ముకొని బ్యాటింగ్ చేస్తున్నాడు.



**బాదుడే బాదుడు..**

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ 15 ఓవర్లకు 5 వికెట్ల నష్టానికి 166 పరుగులతో ఉంది. ఇషాన్‌తో పాటు అభినవ్ మనోహర్ క్రీజులో ఉన్నాడు. ఇప్పటికే చాలా బంతులు ఎదుర్కొన్నందున ఇషాన్ ఎక్కువ స్ట్రైక్ తీసుకొనే అవకాశం ఉంది. కాబట్టి అతడికి సెంచరీ చేసే చాన్స్ ఉంది. అయితే మైల్‌స్టోన్ మీద కాకుండా జట్టుకు భారీ స్కోరు అందించడం మీద గురి పెడితే బాగుటుంది. కాగా, ఓపెనర్ అభిషేక్ శర్మ (17 బంతుల్లో 34), హెన్రిచ్ క్లాసెన్ (13 బంతుల్లో 24), అనికేత్ వర్మ (9 బంతుల్లో 26) రాణించారు. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (10 బంతుల్లో 17) కూడా ఉన్నంత సేపు భారీ షాట్లు బాదాడు.



# రిటైర్మెంట్‌పై వాళ్ల ఇష్టం, నాకు సంబంధం లేదు

## రోహిత్, విరాట్ రిటైర్మెంట్‌పై గంభీర్

స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకుండానే టీమ్‌ఇండియా వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్‌తో భారత్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సీనియర్ల రిటైర్మెంట్‌పై టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తొలిసారి స్పందించాడు. మరి ఆయన ఏమన్నాడంటే?రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానాలను టెస్టు ఫార్మాట్‌లో భర్తీ చేయడం కష్టమైన పనే అని గంభీర్ పేర్కొన్నాడు. కానీ, యువతరం వస్తుందనే నమ్మకం తనకు ఉందని తెలిపాడు. 'జట్టులో ఇద్దరు సీనియర్లు లేకుండానే ఆడే పరిస్థితి ఏర్పడింది. అయితే కొత్త వాళ్లు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పేందుకు ఇది మంచి ఛాన్స్. రోహిత్, విరాట్ లేకుండా ఆడటం మాత్రం కాస్త కష్టమైన పనే' అని గంభీర్ ఓ స్పోర్ట్స్ ఛానెల్?లో పేర్కొన్నాడు. టీమ్‌ఇండియా ఇటీవల స్టార్ బౌలర్ జస్ప్రిత్ బుమ్రా లేకపోయినప్పటికీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిందని గుర్తు చేశాడు.' ఛాంపియన్స్ ట్రోఫీకి బుమ్రా దూరమయ్యాడు. అప్పుడు కూడా నేను ఇదే చెప్పాను. ఎవరైనా ఒకరు దూరమైతే, జాతీయ జట్టుకు ఆడడానకి మరొకరికి ఛాన్స్ లభిస్తుంది. ఆ అవకాశం కోసం ఎదురుచూసే ఇతర ప్లేయర్లు ఉంటారని నేను నమ్ముతా' అని గంభీర్ చెప్పాడు. కాగా, రోహిత్, విరాట్ రిటైర్మెంట్ ప్రకటన వాళ్ల వ్యక్తిగత నిర్ణయమని గంభీర్ అన్నాడు. ప్లేయర్లపై ఒత్తిడి తీసుకొచ్చే హక్కు సెలెక్షన్ కమిటీకి, మేనేజ్‌మెంట్‌కు లేదని గంభీర్ స్పష్టం చేశాడు. రోహిత్ రిటైరైన నేపథ్యంలో టీమ్‌ఇండియాకు కొత్త కెప్టెన్‌గా ఎవరు నియమితులవుతారోనని ఆసక్తి నెలకొంది. శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్, జస్ప్రిత్ బుమ్రా పేర్లు ప్రచారంలో ఉన్నాయి. కానీ, మేనేజ్‌మెంట్ ఇంకా ఎవరినీ ఫైనలైజ్ చేయలేదు. ఇక జూన్ 13న ఇంగ్లాండ్‌తో సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో ఒక వార్మప్ సహా ఐదు టెస్టులు ఆడాల్సి ఉంది. ఈ పర్యటనకు శనివారం జట్టును ప్రకటించే ఛాన్స్ ఉంది.

# మూడు టెస్ట్‌లకే బుమ్రా..

ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నేడు ప్రకటించనుంది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడిన ఆటగాళ్లలో చాలా మంది ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికవ్వనున్నారు. స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో భారత్-ఏ తరఫున ఇంగ్లండ్ పర్యటనకు వెళ్తున్న కుర్రాళ్లలో కూడా కొంతమందికి సీనియర్ టీమ్‌లో చోటు దక్కనుంది. భారత పేస్ విభాగాన్ని జస్‌ప్రీత్ బుమ్రా నడిపించనున్నాడు. అయితే టీమ్ సెలెక్షన్‌కు ముందు బుమ్రా.. బీసీసీఐకి బ్యాడ్ న్యూస్ చెప్పినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో తాను ఐదు టెస్ట్‌లు ఆడలేనని బుమ్రా బీసీసీఐకి సమాచారం ఇచ్చాడని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొంది. మూడు టెస్ట్‌ల కంటే ఎక్కువ ఆడలేనని, అందుకు తన శరీరం సహకరించదని బుమ్రా.. సెలెక్టర్లకు స్పష్టం చేసినట్లు తెలిపింది. ఆస్ట్రేలియా పర్యటనలో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడి వెన్ను గాయానికి గురయ్యాడు. ఆఖరి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో గాయపడిన అతను సుదీర్ఘ కాలం జట్టుకు దూరమయ్యాడు. మళ్లీ ఐపీఎల్ 2025తోనే రీఎంట్రీ ఇచ్చాడు. వెన్ను నొప్పి నేపథ్యంలోనే జస్‌ప్రీత్ బుమ్రాను టీమిండియా లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించినట్లు వార్తలు వచ్చాయి. ఇప్పటికే బుమ్రా పలుసార్లు వెన్ను గాయానికి గురయ్యాడు. బుమ్రా గత మూడేళ్లుగా టెస్ట్‌ల్లో రోహిత్ శర్మకు డిప్యూటిగా వ్యవహరించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో హిట్ మ్యాన్ గైర్హాజరీలో జట్టును నడిపించి అద్భుత విజయాన్ని కూడా అందించాడు. బౌలింగ్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఇప్పటికే పలు నివేదికలు వెలువడ్డాయి. అయితే శుభ్‌మన్ గిల్ ఇప్పటికే టెస్ట్ ఫార్మాట్‌లో లీడర్‌షిప్ గ్రూప్‌లో లేడు. కానీ టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం జింబాబ్వే పర్యటనలో తొలిసారి టీ20 ఫార్మాట్‌లో టీమిండియాను నడిపించాడు. శ్రీలంక పర్యటనతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మకు డిప్యూటీగా వ్యవహరించాడు. టెస్ట్‌ల్లో గిల్ కెప్టెన్‌గా ఎంపికైతే రిషభ్ పంత్‌కు వైస్ కెప్టెన్సీ దక్కే అవకాశాలు ఉన్నాయి. 2018 నుంచి రిషభ్ పంత్ టెస్ట్‌ల్లో రెగ్యులర్‌గా ఆడుతున్నాడు.






# మరో రికార్డు ముంగిట సూర్య కుమార్ యాదవ్

ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్య కుమార్ యాదవ్ ఐపీఎల్ 2025లో అద్భుతంగా రాణిస్తున్నాడు. మే 21న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. సూర్యకుమార్ యాదవ్ అర్ధ సెంచరీ ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సీజన్‌లో ముంబై తరఫున అత్యధిక పరుగులు చేసిన సూర్యకుమార్ యాదవ్.. ఈ సీజన్‌లో సచిన్ టెండూల్కర్ 15 ఏళ్ల రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉంది. సూర్యకుమార్ యాదవ్ కేవలం 36 పరుగుల దూరంలో ఉన్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో ముంబై ఇండియన్స్ తరఫున ఒక సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు ఇప్పటివరకు క్రికెట్ దేవుడిగా పరిగణించబడే సచిన్ టెండూల్కర్ పేరు మీద నమోదైంది. 2010 ఐపీఎల్ ఎడిషన్‌లో సచిన్ టెండూల్కర్ మొత్తం 618 పరుగులు చేశాడు. ఆ సమయంలో సచిన్ అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించి ఐదు అర్ధ సెంచరీలు సాధించాడు. సచిన్ టెండూల్కర్ 47.53 సగటుతో, 132.61 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఈ రికార్డు చాలా సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇప్పటివరకు ఏ బ్యాటర్ కూడా దానిని బ్రేక్ చేయలేకపోయారు. అయితే 2023 సంవత్సరంలో సూర్యకుమార్ యాదవ్ ఈ రికార్డుకు చాలా దగ్గరగా వచ్చాడు. ఈ సీజన్లో సూర్యకుమార్ యాదవ్ 16 మ్యాచ్‌ల్లో 605 పరుగులు చేశాడు. కానీ 618 పరుగులను చేరుకోలేకపోయాడు. ఈ సీజన్ గురించి చెప్పాలంటే సూర్యకుమార్ యాదవ్ ఈ సారి కూడా గొప్ప ఫామ్‌లో కనిపిస్తున్నాడు. ఇప్పటివరకు సూర్యకుమార్ యాదవ్ 13 మ్యాచ్‌ల్లో 583 పరుగులు చేశాడు. అందులో సూర్యకుమార్ యాదవ్ సగటు 72.87, 170 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. సచిన్ టెండూల్కర్ రికార్డును బ్రేక్ చేయడానికి సూర్యకు ఇప్పుడు ఇంకా 36 పరుగులు మాత్రమే చేయాలి. లీగ్ దశలో వారికి ఒక మ్యాచ్ మిగిలి ఉంది. అందులో సూర్యకుమార్ యాదవ్ 600 మార్కును దాటగలడు. దీని తర్వాత ప్లేఆఫ్ మ్యాచ్‌లలో కూడా ఈ రికార్డును తన పేరిట నమోదు చేసుకునే సువర్ణావకాశం కూడా సూర్యకు లభిస్తుంది. ఈ క్రమంలో సచిన్ రికార్డును బ్రేక్ చేయగలడా అనేది ఆసక్తికరంగా మారింది.



# పంజాబ్ కింగ్స్‌లో గందరగోళం


## ఛండీగఢ్ కోర్టులో పిటిషన్ దాఖలు


ఇండియన్ ప్రీమియర్? లీగ్‌లో పంజాబ్ కింగ్స్ టీమ్‌కు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహిస్తున్నాడు. అతడి కెప్టెన్సీలో పంజాబ్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. 11 ఏళ్ల తర్వాత పంజాబ్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఈసారి టాప్- 2లోనూ నిలిచే ఛాన్స్ ఉంది. ఇంతలో ఆ జట్టులో గందరగోళం ఏర్పడింది. పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి, ఆ జట్టు డైరెక్టర్లు మోహిత్ బుర్మాన్, నెస్ వాడియాపై ఛండీగఢ్ కోర్టులో పిటిషన్ వేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ ఇద్దరూ సమావేశం నిర్వహించారంటూ పిటిషన్‌లో పేర్కొన్నారు. మోహిత్ బుర్మాన్, నెస్ వాడియా ఈ ఇద్దరూ నిబంధనలకు విరుద్ధంగా గత నెల సమావేశం నిర్వహించి, మునీశ్ ఖన్నాను కొత్త డైరెక్టర్‌గా ఎన్నుకున్నారని, ఆ నియామకాన్ని నిలిపివేయాలని ప్రీతి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాగే ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కూడా అమలు చేయకుండా చూడాలని పేర్కొన్నారు. కంపెనీ చట్టం 2013 ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా ఈ సమావేశం నిర్వహించారని ప్రీతి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే మోహిత్ బుర్మాన్, నెస్ వాడియా, ప్రీతి ఈ ముగ్గురు KPH డ్రీమ్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లుగా ఉన్నారు. పంజాబ్ కింగ్స్ జట్టు ఈ కంపెనీకి చెందినదే. గతనెల 21న నిర్వహించిన సమావేశంలో ప్రీతితోపాటు మరో డైరెక్టర్ కరణ్ పాల్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే కొత్త డైరెక్టర్‌గా మునీశ్ ఖన్నాను నియమించడాన్ని ప్రీతి వ్యవతిరేకించారు. ఈ క్రమంలోనే ఓనర్ల మధ్య వివాదం ముదిరింది. తాను ఈ మీటింగ్?కు హాజరైనప్పటికీ ఇది చట్ట విరుద్ధంగా ఏర్పాటు చేశారని, ఈ నియామకాన్ని నిలిపివేయాలని ప్రీతి కోర్టును కోరారు. కాగా, బోర్డులో వివాదాలు చెలరేగినప్పటికీ పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌లకు డైరెక్టర్ ప్రీతి జింటా హాజరయ్యారు. జట్టుకు మద్దతుగా నిలుస్తూ ప్లేయర్లను ప్రోత్సహిస్తున్నారు. ఇక ఈ సీజన్‌లో ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన పంజాబ్, మరో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. మే 24న జైపూర్‌లో దిల్లీ క్యాపిటల్స్‌తో, మే 26న ముంబయి ఇండియన్స్‌తో ఆడనుంది.

# రాజమౌళితో మహేశ్ మూవీ



'సూపర్ స్టార్' మహేష్ బాబు ప్రస్తుతం ఎస్ఎస్ రాజామౌళి దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబీ 29 చేస్తున్న సంగతి తెలిసిందే. హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. కొన్ని కీలక షెడ్యూల్స్ పూర్తి చేశాడు జక్కన్న. కానీ ఈ సినిమా ఎప్పుడు కంప్లీట్ అవుతుంది, అసలు షూటింగ్ ఎంతవరకు వచ్చిందనే విషయంలో అఫీషియల్ కన్ఫర్మేషన్ లేదు. కానీ మహేష్ నెక్ట్స్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 30 ఎవరితో చేయబోతున్నాడనే చర్చ మాత్రం జరుగుతోంది. ఎస్ఎస్ఎంబీ 29 రిలీజ్ అయ్యాక మహేష్ బాబుకి హాలీవుడ్ రేంజ్ స్టార్ డమ్ రావడం పక్కా. కాబట్టి నెక్ట్స్ ప్రాజెక్ట్‌ను అంత ఈజీగా తీసుకునే ఛాన్స్ ఉండదు. ఖచ్చితంగా ఎస్ఎస్ఎంబీ 30 అంతకుమించి అనేలా ప్లాన్ చేయడం గ్యారెంటీ. మరి ఆఫర్ట్ ఎస్ఎస్ఎంబీ 29ని, మహేష్ బాబుని హ్యాండిల్ చేసే దర్శకుడు ఎవరంటే.. ఇద్దరు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. లేటెస్ట్ ట్రెండ్ ప్రకారం.. ఇద్దరిలో ఎవరో ఒకరు ఫైనల్ అయ్యేలా కనిపిస్తున్నారు. పుష్ప సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసి, రాజమౌళి రికార్డ్ బ్రేక్ చేసిన సుకుమార్ మరోసారి మహేష్‌తో వర్క్ చేసే ఛాన్స్ ఉందని అంటున్నారు. వన్ నేనొక్కడినే సినిమాతో మహేష్ బాబుకి హిట్ ఇవ్వలేకపోయిన సుకుమార్.. ఈసారి ఆ ఛాన్స్‌ను వదులుకునేలా లేడు. కాబట్టి.. రాజమౌళి సినిమా తర్వాత సుకుమార్ సినిమా ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ, మహేష్ బాబుతో సినిమా చేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నాల్లో ఉన్నాడు. ఆ మధ్య ఓ స్టోరీ లైన్ కూడా వినిపించినట్టుగా టాక్ వచ్చింది. ప్రస్తుతం ప్రభాస్‌తో స్పిరిట్ చేస్తున్న సందీప్.. ఆ తర్వాత రణబీర్ కపూర్‌తో యానిమల్ పార్క్ చేయనున్నాడు. కాబట్టి ఎస్ఎస్ఎంబీ 30 సందీప్ చేసే ఛాన్స్ లేకపోలేదు. మొత్తంగా.. సుకుమార్, సందీప్ రెడ్డిలలో ఎవరో ఒకరు మహేష్ నెక్ట్స్ ప్రాజెక్ట్ టేకప్ చేసేలా ఉన్నారనే చెప్పాలి. ఈ ఇద్దరు డైరెక్టర్లు చేసిన చివరి సినిమాలు పాన్ ఇండియా లెవల్లో హిట్ కొట్టాయి. కాబట్టి ఎవరు చేసినా పర్లేదు అని మహేష్ ఫాన్స్ అంటున్నారు.





# రాఘవేంద్రుడికి అల్లు అర్జున్ విషెస్

టాలీవుడ్ దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు పుట్టినరోజు సందర్భంగా సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా తన గురువుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా అల్లు అర్జున్ ఒక పోస్ట్ చేస్తూ, 'నా గురుజీ రాఘవేంద్రరావు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు! నా మొదటి దర్శకుడు. నన్ను సినిమాల్లోకి పరిచయం చేసిన వ్యక్తి. ఈ జీవితాంతం రుణపడి ఉంటానని అల్లు అర్జున్ పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో పాటు రాఘవేంద్రరావుతో కలిసి ఉన్న ఫోటోను కూడా అల్లు అర్జున్ పంచుకున్నారు. కాగా ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. అల్లు అర్జున్‌ను 2003లో విడుదలైన 'గంగోత్రి' సినిమాతో రాఘవేంద్రరావు తెలుగు తెరకు పరిచయం చేశారు. ఈ చిత్రం మంచి విజయం సాధించి, అల్లు అర్జున్ సినీ కెరీర్‌కు బలమైన పునాది వేసింది. తన తొలి చిత్రాన్ని తెరకెక్కించి, తనను హీరోగా నిలబెట్టినందుకు రాఘవేంద్రరావుపై అల్లు అర్జున్ ఎప్పుడూ గౌరవాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేస్తుంటారు. ఈ పుట్టినరోజు శుభాకాంక్షలు మరోసారి వారి మధ్య ఉన్న గురు-శిష్య బంధాన్ని స్పష్టం చేశాయి.



# ఆనందంగా రిటైర్మెంట్ ప్రకటించేస్తా..

కెరీర్ సూపర్ ఫామ్‌లో ఉన్న టైమ్‌లో ఏ హీరోయిన్ అయినా రిటైర్మెంట్ గురించి ఆలోచించే ప్రయత్నం కూడా చేయరు. కానీ నెంబర్ వన్ రేసులో ఉన్న రష్మిక మాత్రం సంథింగ్ స్పెషల్. అందుకే కెరీర్ పీక్స్‌లో ఉన్న టైమ్‌లో తన రిటైర్మెంట్ గురించి మాట్లాడారు నేషనల్ క్రష్. ప్రజెంట్ సౌత్ నార్త్ ఇండస్ట్రీలో వరుస సినిమాలతో బిజీగా ఉన్న వన్ అండ్ ఓన్లీ బ్యూటీ రష్మిక మందన్న. ఓ వైపు కమర్షియల్ సినిమాలు, మరో వైపు ప్రయోగాలు కూడా చేస్తున్న ఈ భామ, కమర్షియల్ సక్సెస్‌ల విషయంలోనూ అందరికంటే ముందే ఉన్నారు. గత ఏడాది పుష్ప 2 ది రూల్ సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్నారు. హిందీలో కూడా సినిమాలు చేస్తున్నారు. కెరీర్ ఇంత హైలో ఉన్న టైమ్‌లో రిటైర్మెంట్ గురించి ఓ ఈవెంట్లో ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు రష్మిక మందన్న. గతంలో బాలీవుడ్ బ్లాక్ బస్టర్ హిస్టారికల్ మూవీ ఛావా ట్రైలర్ లాంచ్‌లో పాల్గొన్న రష్మిక ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. ఈ సినిమాలో ఛత్రపతి శంభాజీ మహారాజ్ భార్యగా నటించిన రష్మిక... ఈ అవకాశం తనకు రావటం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. వరుసగా గ్లామర్ రోల్స్‌లో అదరగొట్టిన రష్మిక ఈ సినిమాలో చీరకట్టులో హుందాగా కనిపించరు. ఇంత మంచి క్యారెక్టర్ చేసిన తరువాత తాను ఆనందంగా రిటైర్మెంట్ ప్రకటించేస్తా అంటూ షాకింగ్ కామెంట్ చేశారు రష్మిక. శ్రీవల్లి సీరియస్‌గా అనకపోయినా... ఆమె నోటి నుంచి రిటైర్మెంట్ అన్న మాట రావటంతో ఒక్కసారిగా షాక్ అయ్యారు ఫ్యాన్స్. సరదాగా కూడా అలాంటి కామెంట్స్ చేయొద్దంటూ రిక్వెస్ట్ చేస్తున్నారు.

# కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య ప్రత్యేకం



## డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో ఆకట్టుకున్న అందాలరాశి

కేన్స్ ఫిలం ఫెస్టివల్‌లో అందాల రాశి ఐశ్వర్యారాయ్ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. 22వ సారి కేన్స్ వేడుకలకు హాజరయ్యారు ఐశ్వర్యారాయ్... మొదటిరోజు హాఫ్ వైట్ శారీలో భారతీయత ఉట్టిపడేలా రాయల్ లుక్‌లో కనిపించింది. రెండో రోజూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. మోడ్రన్ దుస్తులు ధరించినప్పటికీ భారతీయ సంస్కృతి సంప్రదాయలకు విలువనిచ్చారు. తన డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఫొటోలు షేర్ చేశారు. 'ఐశ్వర్య ధరించిన డ్రెస్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఆ బనారసీ కేప్‌పై 'భగవద్గీతలోని 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే శ్లోకాన్ని చేతితో సంస్కృతంలో ఎంబ్రాయిడరీ చేశారు' అని తెలిపారు. దీంతో ఈరోజు ఐశ్వర్య ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను, భగవంతుడు అందించిన అమూల్య సంపద భగవద్గీత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. ఐశ్వర్య రెండోరోజు లుక్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే భగవద్గీతకు ఇటీవల యునెస్కో (జఔఇ÷ూఅక్ష) మెమొరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఐశ్వర్య ప్రపంచానికి చాటిచెప్పడం కోసం ఈ డ్రెస్ ధరించి ఉంటారని అభిప్రాయపడుతున్నారు. తొలిరోజు కూడా ఈ కేన్స్ క్వీన్ తన లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కొన్నేళ్లుగా కేన్స్‌లో మెరుస్తున్న ఈ భామ ఈసారి భారతీయత ఉట్టిపడేలా.. చీరకట్టుతో నుదుటిన సిందూరం పెట్టుకొని సినీప్రియుల దృష్టిని ఆకట్టుకున్నారు.





# అడవుల్లో శ్రియ అందాలు

శ్రియ శరణ్.. ఈ పేరుకు పెద్దగా పరిచయం అక్కర్లేదు.. ఒకప్పుడు టాలివుడ్ లో వరుస హిట్ సినిమాల్లో నటించింది.. స్టార్ హీరోల సరసన నటించింది. మొట్టమొదట 'ఇష్టం' సినిమాతో తెలుగు ప్రజలకు పరిచయమైన శ్రియ.. తర్వాత నుండి వరుసగా టాప్ హీరోల తో నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. నాగార్జున హీరోగా తెరకెక్కిన ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సూపర్ హిట్ కొట్టింది. ఆ వెంటనే బాలకృష్ణ హీరోగా తెరకెక్కిన చెన్నకేశవరెడ్డి మూవీలో శ్రియ నటించారు.ఆ సినిమా కూడా భారీ హిట్ ను అందుకుంది. ఆమె గతంలో స్టార్ హీరోయిన్ గా తెలుగు, తమిళ సినిమాల్లో ఊపేసింది. అప్పట్లో ఆమె సినిమా వస్తుందంటే ఫ్యాన్స్ ఎగబడేవారు. కెరీర్ పీక్స్ లో ఉండగా 2018 సంవత్సరంలో రష్యా క్రీడాకారులు ఆండ్రూ కొచ్చిన్ ను పెండ్లి చేసుకుని సెటిల్ అయిపోయింది. తరువాత కొన్ని రోజులు సినిమాలకు దూరమైంది ఈ ముద్దుగుమ్మ. కాకపోతే సోషల్ మీడియాలో వేదికగా మాత్రం అభిమానులతో టచ్‌లో ఉంటూ నెట్టింట రొమాంటిక్ స్టిల్స్ షేర్ చేస్తూ తన అప్డేట్స్ ఇస్తూ వచ్చింది.శ్రియ ఒక బిడ్డకు తల్లైన తర్వాత తన మాతృత్వాన్ని ఆస్వాదిస్తోంది. దానికి సంబంధించిన ప్రతి మూమెంట్‌ను ఈమె అభిమానులతో పంచుకుంటోంది.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463